# యేసును నమ్ముచున్నాము

మూడవ పాఠము

## ప్రవక్త

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
పాత నిబంధన నేపథ్యం........ 2
**అర్హతలు**........ 2
దేవుని ద్వారా పిలువబడినవారు ........ 4
ఇవ్వబడిన దేవుని వాక్కు ........ 5
దేవునికి స్వామిభక్తి........ 6
నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి ........ 7
**కార్యములు** ........ 9
అధికారము........ 10
పని ........ 11
విధానములు........ 12
**ఆకాంక్షలు**........ 13
చారిత్రిక అభివృద్ధి........ 13
విశేషమైన ప్రవచనములు........ 17
యేసులో నెరవేర్పు ........ 20
**అర్హతలు**........ 20
దేవుని ద్వారా పిలువబడినవాడు........ 20
ఇవ్వబడిన దేవుని వాక్కు ........ 22
దేవునికి స్వామిభక్తి........ 23
నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి ........ 24
**కార్యములు** ........ 25
అధికారము........ 26
పని ........ 27
విధానములు........ 29
**ఆకాంక్షలు**........ 30
ప్రభువు యొక్క దూత........ 30
మోషే వంటి ప్రవక్త........ 32
ప్రవచనము యొక్క పునరుద్ధరణ ........ 34
ఆధునిక అనువర్తన ........ 35
**ప్రత్యక్షత యొక్క పరిమాణము**........ 36
**ప్రత్యక్షత యొక్క అంశములు**........ 39
లేఖనమును అనువదించుట ........ 40
లేఖనమునకు అప్పగించుకొనుట........ 41
ముగింపు ........ 45



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# యేసును నమ్ముచున్నాము

మూడవ పాఠము

ప్రవక్త

## ఉపోద్ఘాతము

ప్రజలు సమస్యలను ఎదుర్కొనప్పుడు లేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు, వారు సలహాల కొరకు ఇతరులను ఆశ్రయిస్తారు. ఒకపేళ విషయము చిన్నదైతే, వారు తమ కుటుంబాలను లేక ఇరుగుపొరుగువారిని సలహా అడుగుతారు. కాని, సమస్య పెద్దదైనప్పుడు మరియు దాని పరిణామాలు తీవ్రమైనప్పుడు, ప్రజలు విశేషాజ్ఞులను, అనగా ఏమి చెయ్యాలో అధికారికముగా తెలిపి సరియైన సలహాను ఇచ్చువారిని ఆశ్రయిస్తారు. లేఖనము యొక్క చరిత్రయంతటిలో, దేవుడు ఇట్టి సంపూర్ణముగా ఆధారపడదగిన మార్గదర్శకత్వమును ప్రవక్తల ద్వారా అందించాడు. ఈ స్త్రీ పురుషులు దేవుని నిబంధనలను తన ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులకు అధికారికముగా అనువర్తించారు.

యేసును నమ్ముచున్నాము అను మన పాఠ్య క్రమములో ఇది మూడవ పాఠం, మరియు దీనికి "ప్రవక్త" అని పేరు పెట్టాము. ఈ పాఠంలో, దేవుని నిబంధనలను మన జీవితాలకు అధికారికముగా అనువర్తిస్తూ యేసు ప్రవక్త స్థానమును నెరవేర్చు మార్గములను మనము చూద్దాము.

మునుపటి పాఠంలో మనం ప్రస్తావించినట్లు, దేవుడు పాత నిబంధనలో మూడు స్థానములను స్థాపించి, వాటి ద్వారా తన రాజ్యమును పాలించాడు: ప్రవక్త, యాజకుడు మరియు రాజు స్థానములు. మరియు దేవుని రాజ్యము యొక్క చివరి స్థాయిలో, దీనిని మనము సాధారణంగా క్రొత్త నిబంధన యుగము అని పిలుస్తాము, ఈ మూడు స్థానములు తమ అంతిమ నెరవేర్పును క్రీస్తులో పొందుకుంటాయి. ఈ కారణము చేత, చరిత్రయంతటిలో ఈ స్థానముల యొక్క ప్రాముఖ్యతను మరియు కార్యకలాపాలను అధ్యయనము చేయుట యేసు క్రీస్తు ప్రస్తుతము దేవుని రాజ్యమును పాలించుటను గూర్చి, మరియు ఆయనకు నమ్మకమైన అనుచరుల యొక్క బాధ్యతలు మరియు ఆశీర్వాదములను గూర్చి అర్థము చేసుకొనుటలో సహాయపడుతుంది.

"ప్రవక్త" అను పదమును చాలామంది వినప్పుడు, భవిష్యత్తును గూర్చి తెలియజేయు ఒక వ్యక్తిని గూర్చి వారు ఆలోచన చేస్తారు. చాలా మంది క్రైస్తవులు కూడా ఇలానే ఆలోచిస్తారు. బైబిలులోని ప్రవక్తలు కొన్నిసార్లు భవిష్యత్తులో జరగబోవు విషయములను గూర్చి ప్రవచించినప్పటికీ, వారి పరిచర్యలో ప్రధానమైన లక్ష్యము ఇది కాదు. ప్రాథమికముగా, దేవుని ప్రవక్తలు ఆయన రాయబారులైయున్నారు. దేవుని నిబంధనలను వివరించుట, మరియు ఆయనకు నమ్మకముగా ఉండమని ఆయన ప్రజలను ప్రోత్సహించుట వారి పని. మరియు యేసు యొక్క ప్రవచన కార్యము విషయములో కూడా ఇదే నిజమైయున్నది.

ప్రవక్తల యొక్క కార్యమును గూర్చిన ఈ అవగాహనను దృష్టిలో ఉంచుకొని, ఒక ప్రవక్తను ఈ విధముగా నిర్వచించుదాము:

> పాపమునకు కలుగు తీర్పును గూర్చి హెచ్చరిస్తూ, ఆశీర్వాదములను కలిగించు విధముగా దేవునికి నమ్మకమైన పరిచర్య చేయునట్లు ప్రోత్సహిస్తూ దేవుని వాక్యమును ప్రకటించు మరియు అనువర్తించు దేవుని నిబంధనా రాయబారి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రవక్త పాత్రలో యేసుకు సంబంధించిన మూడు అంశములను మన పాఠం విశదీకరిస్తుంది. మొదటిగా, ఆయన ప్రవక్త స్థానమునకు పాత నిబంధన నేపథ్యమును పరీక్షిద్దాము. రెండవదిగా, యేసులో ఈ స్థానము యొక్క నెరవేర్పును గూర్చి క్రొత్త నిబంధన బోధను విశదీకరిద్దాము. మరియు మూడవదిగా, యేసు యొక్క ప్రవచన కార్యమునకు ఆధునిక అనువర్తనను చూద్దాము. యేసు యొక్క ప్రవచన స్థానమునకు పాత నిబంధన నేపథ్యమును చూచుటతో ఆరంభించుదాము.

## పాత నిబంధన నేపథ్యం

యేసు మన ప్రవక్త అని క్రైస్తవులు ఆలోచించిన ప్రతిసారి, ఆయన దేవుని మరియు ఆయన నిబంధనను సేవించిన మొదటి ప్రవక్త కాదని జ్ఞాపకముంచుకొనుట చాలా అవసరం. బైబిలు చరిత్ర అంతటిలో, వందల మంది దేవుని ప్రవక్తలు ఉన్నారు. వారు శక్తిలో లేక అధికారములో యేసుకు సమానులు కారు. అయితే వారు దేవునికి చేసిన సేవ యేసు రాజ్య స్థానమును నెరవేర్చిన మార్గములన్నిటికీ పూర్వగామిగా ఉన్నది. కాబట్టి, ప్రవక్తగా యేసు ఏమి చేశాడో గ్రహించాలని మీరు కోరుకుంటే, ఆయన కంటే ముందు వచ్చిన ప్రవక్తలతో ఆరంభించుట సహాయకరముగా ఉంటుంది.

యేసు యొక్క ప్రవక్త స్థానమునకు పాత నిబంధన నేపథ్యమును గూర్చిన మన చర్చ మూడు భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, ప్రవక్త స్థానమునకు ఉండవలసిన అర్హతలను మనము ప్రస్తావిద్దాము. రెండవదిగా, ప్రవక్తల యొక్క కార్యములను మనము చూద్దాము. మరియు మూడవదిగా, ఈ స్థానము కొరకు పాత నిబంధన సృష్టించిన ఆకాంక్షలను మనము పరిగణిద్దాము. ప్రవక్త స్థానమునకు కావలసిన అర్హతలను మొదట చూద్దాము.

### అర్హతలు

మనము ఇంతకు ముందే సూచించినట్లు, పాత నిబంధన ప్రవక్తలు దేవుని నిబంధనలకు రాయబారులైయున్నారు. ఆయన నిబంధనలలో, దేవుడు తనను తాను తన ప్రజల యొక్క గొప్ప చక్రవర్తిగా బయలుపరచుకున్నాడు, మరియు ఆయన ప్రవక్తలు పరలోకములోని ఆయన రాజరిక ప్రాంగణములో అధికారిక వార్తాహరుల వలె లేక రాయబారుల వలె పని చేశారు. వారు దేవుని వాక్యమును ఇశ్రాయేలుకు మరియు అనేక ఇతర దేశములకు అందించి, రాజుగా దేవునికి నమ్మకముగా ఉండమని వారిని హెచ్చరించారు.

అవును, ఇశ్రాయేలు చుట్టూ ఉన్న అనేక దేశములలో కూడా దేవుని యొక్క నిజమైన ప్రవక్తలను కొన్ని పైపై మార్గములలో పోలియున్న ప్రవక్తలు ఉండేవారు. అయితే ఈ అబద్ధ ప్రవక్తలు తమ అబద్ధ దేవతలకు ప్రాతినిధ్యం వహించుటకు కుయుక్తిని, మూఢ నమ్మకములను, మరియు దయ్యపు శక్తులను ఉపయోగించేవారు.

> **బైబిలు రోజులలోని అబద్ధ ప్రవక్తలు, ఇశ్రాయేలులో మరియు ఇతర దేశములలో కూడా, నిజమైన ప్రవక్తల వలె కార్యములు చేసేవారు, మాట్లాడేవారు,**

> కనిపించేవారు, మరియు వ్యవహరించేవారు. అయితే నా ఆలోచన ప్రకారం, బైబిలులోని రాజులు, దినవృత్తాంతములు మరియు ఇతర ప్రవచన పుస్తకములను మనము చూచునప్పుడు పాత నిబంధన ప్రవక్తలు స్వయంగా యెహోవా నామమున మాటలాడిరి కాబట్టి వారు తమను ఇతరుల కంటే వ్యత్యాసముగాను నిజమైన ప్రవక్తలగాను చూపుకుంటారు అను సత్యము బయలుపడుతుంది. మరియు వారు స్వయంగా యెహోవా నామమున మాటలాడేవారు కాబట్టి, దేవుడు తన వాక్యములో చెప్పిన మాటలను వారు ఉల్లంఘించేవారు కాదు. ఇతర నిజమైన ప్రవక్తలు చెప్పిన విషయములను వారు ఉల్లంఘించేవారు కాదు, మరియు ఆ విధంగా వారు తమను తాము వేరుపరచుకునేవారు. అయితే, నా ఆలోచన ప్రకారం మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, పాత నిబంధనలోని ప్రవక్తలు సాధారణంగా ఆ దినములలోని ప్రఖ్యాతిగాంచిన నమ్మకములకు విరోధముగా నిలబడేవారు, మరియు దురదృష్టవశాత్తూ, ముఖ్యముగా ఉత్తర ఇశ్రాయేలులో, ప్రవక్తలు రాజుల యొద్ద బత్తెము పుచ్చుకొనువారిగా ఉన్న కాలము కూడా ఉండినది. ఆమోసు 7వ అధ్యాయములో "నేను ప్రవక్తనైనను కాను, ప్రవక్త యొక్క శిష్యుడనైనను కాను" అని ఆమోసు చెప్పినప్పుడు, ఉత్తర రాజ్యములో ఉన్న ప్రధాన యాజకునికి, తాను రాజు దగ్గరగాని లేక ప్రధాన యాజకుని దగ్గరగాని బత్తెము పుచ్చుకొనుట లేదని చెబుతున్నాడు."నేను ప్రవక్తను కాను," అనగా ఒక బత్తెము పుచ్చుకొను ప్రవక్త, "ప్రవక్త యొక్క శిష్యుడనైనను కాను" అనగా "నేను ప్రవక్తల గురుకులమునకు చెందినవాడను కాదు. కాబట్టి నేను ఏమి చెయ్యాలో నీవు నాకు చెప్పనవసరం లేదు." మరియు ఆమోసు ఈ విధముగా చెప్పుటకు గల కారణము "ఇంటికి పారిపొమ్ము, ఉత్తర దేశములో మమ్మును ఇబ్బంది పెట్టుట మానుము; దక్షిణమునకు పొమ్ము" అని ప్రధాన యాజకుడు అతనితో అంటాడు. అందుకు ఆమోసు జవాబిస్తూ అంటాడు, "నేను అలా చేయలేను ఎందుకంటే దేవుడు నన్ను ఇలా చేయమని చెప్పాడు." యిర్మీయా, మీకా మరియు అలాంటి ఇతర ప్రవక్తలు రాజుల దగ్గర బత్తెము పుచ్చుకొనుచున్న ఇతర అబద్ధ ప్రవక్తలను ఎదురించుట మనము చూస్తాము. సామాజికముగా ప్రవక్తల గురించి మనము ఒక విషయము చెప్పగలిగితే, అది ఇది: వారు రాజుల యొద్ద బత్తెము పుచ్చుకొనరు. వారు యాజకుల యొద్ద బత్తెము పుచ్చుకొనువారు కాదు. రాజులు మరియు యాజకుల వంటి వారు ప్రజల మీద మోపు దూషణ, నేరములు మరియు దుష్టత్వమునకు వ్యతిరేకముగా వారు దేవుని కొరకు నిలబడతారు.
>
> — డా. రిచర్డ్ ఎల్. ప్రాట్, జు.

అనేక మంది అబద్ధ ప్రవక్తలు నివసించిన లోకములో, అబద్ధ ప్రవక్తలు మరియు నిజమైన ప్రవక్తలకు మధ్య వ్యత్యాసమును కనుగొనుట ఇశ్రాయేలీయులకు చాలా అవసరమైయుండినది. ఈ కారణము చేత, నిజమైన దేవుని ప్రవక్తల కొరకు పాత నిబంధన అనేక అర్హతలను స్థాపించింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ అర్హతలు ద్వితీ. 18:17-22లో ఈ విధముగా ప్రవస్తావించబడినాయి, అక్కడ మోషే ఈ విధముగా వ్రాయుచున్నాడు.

> మరియు యెహోవా నాతో ఇట్లనెను... వారి సహోదరులలోనుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును... అంతేకాదు, ఏ ప్రవక్తయు అహంకారము పూని, నేను చెప్పుమని తన కాజ్ఞాపించని మాటను నా నామమున చెప్పునో, యితర దేవతల నామమున చెప్పునో ఆ ప్రవక్తయును చావవలెను... ప్రవక్త యెహోవా నామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగక పోయిన యెడలను ఎన్నడును నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు... (ద్వితీ. 18:17-22).

ఈ వాక్య భాగములో, నిజమైన దేవుని ప్రవక్తల యొక్క అర్హతలను కనీసం నాలుగింటిని మనము చూడవచ్చు. ఇక్కడ మోషే బోధించినట్లు, నిజమైన ప్రవక్తలు దేవుని ద్వారా పిలువబడినవారు. ఆయన ప్రజలతో మాట్లాడుటకు వారికి దేవుని వాక్యము ఇవ్వబడింది. ఆయన ఆజ్ఞలను అనుసరించి ఆయన నామమున మాత్రమే మాట్లాడుట ద్వారా వారు దేవుని పట్ల తమ స్వామిభక్తిని కనుపరచారు. మరియు వారి సందేశము నెరవేర్చబడుట ద్వారా వారి పరిచర్య నిర్ధారించబడింది.

పాత నిబంధన ప్రవక్తల యొక్క అర్హతలను గూర్చి మనము చేయుచున్న అన్వేషణలో మోషే ప్రస్తావించిన నాలుగు అర్హతల మీద మనము దృష్టిపెడదాము: మొదటిగా, నిజమైన ప్రవక్తలు దేవుని ద్వారా పిలువబడినవారైయుండాలి. రెండవదిగా, వారు మాట్లాడుటకు వారికి దేవుని వాక్కు ఇవ్వబడాలి. మూడవదిగా, ఆయన ఆజ్ఞను అనుసరించి మాత్రమే మాట్లాడుట ద్వారా వారు దేవునికి స్వామిభక్తి గలవారిగా ఉండాలి. మరియు నాల్గవదిగా, వారి సందేశము నెరవేర్చబడుట ద్వారా వారి పరిచర్య నిర్ధారించబడాలి. నిజమైన ప్రవక్తలు దేవుని ద్వారా పిలువబడినవారను సత్యముతో ఆరంభించుట ద్వారా ఈ అర్హతలను గూర్చి మనము స్పష్టముగా పరిశీలన చేద్దాము.

## దేవుని ద్వారా పిలువబడినవారు

పాత నిబంధనలో, ఆయన యొక్క ప్రవక్తలుగా పరిచర్య చేయుటకు దేవుడు అనేకమందిని పిలచాడు. ఇది ఒక ఆహ్వానము కాదు; ఇది దైవిక ఆజ్ఞ. దైవిక రాజైన దేవుడు తన రాయబారిగా ఉండుటకు తన రాజ్య పౌరులలో ఒకరికి ఆజ్ఞ ఇచ్చాడు. పాత నిబంధన ప్రవక్త యొక్క పిలుపును నమోదు చేసిన ప్రతి సందర్భములో మనము ఈ దైవిక ఆజ్ఞను చూస్తాము.

ఉదాహరణకు యెహె. 2:1-2లో యెహెజ్కేలు యొక్క పిలుపును చూడండి:

> నరపుత్రుడా, నీవు చక్కగా నిలువబడుము, నేను నీతో మాటలాడవలెను అని ఆయన నాతో మాటలాడినప్పుడు ఆత్మ నాలోనికివచ్చి నన్ను నిలువబెట్టెను; అప్పుడు నాతో మాటలాడినవాని స్వరము వింటిని (యెహె. 2:1-2).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇక్కడ, నిలువబడి తన పిలుపును వినమని దేవుడు యెహెజ్కేలుకు ఆజ్ఞ ఇచ్చినప్పుడు, యెహెజ్కేలు దానిని పాటించునట్లు చూచుటకు ఆయన తన ఆత్మను కూడా పంపాడు. ప్రవక్తను పిలచుట ఆయన ప్రజల యొక్క పరలోక రాజుగా దేవుడు ఉపయోగించిన అధికారిక నిర్ణయమైయున్నది.

దేవుడు ఇట్టి ప్రవచన పిలుపులను ప్రత్యక్షంగా ప్రవక్తకు ఇచ్చాడు — కొన్నిసార్లు వినబడునట్లు కూడా. 1 సమూ. 3లో సమూయేలును, యెషయా 6లో యెషయాను, ఆమోసు 7లో ఆమోసును, యిర్మీయా 1లో యిర్మీయాను దేవుడు ప్రత్యక్షంగా పిలచాడు.

అయితే ఇతర సందర్భాలలో, మరొక ప్రవక్తను పిలువమని ఒక ప్రవక్తను హెచ్చరించుట ద్వారా దేవుడు ప్రవక్తలను పరోక్షంగా పిలచాడు. ఉదాహరణకు, 1 రాజులు 19:16లో, తన తరువాత ప్రవక్తగా ఉండుటకు ఎలీషాను పిలవమని దేవుడు ప్రవక్తయైన ఏలీయాకు ఆజ్ఞాపించాడు. 1 రాజులు 20 మరియు 2 రాజులు 2లో మనము చూచునట్లు, ఈ మధ్యవర్తిని ఉపయోగించి ఇచ్చిన పిలుపు ప్రవక్తల గుంపుల మీదకు లేక ప్రవక్తల కుమారుల మీదకు కూడా దృష్టిని ఆకర్షిస్తుంది, వీరు ఒక స్థిరపరచబడిన ప్రవక్త చుట్టు ఉండు ప్రవక్తల గుంపులు. అయితే దేవుని యొద్ద నుండి పిలుపు ప్రవక్తకు సూటిగా వచ్చినను, లేక ఒక అధికారిక దేవుని సేవకుని ద్వారా వచ్చినను, ప్రవక్త యొక్క పిలుపు తుదకు దేవుని ప్రోద్బలంతో కలుగుతుంది. ఈ అసామాన్యమైన పిలుపు లేకుండా, అతడు లేక ఆమె మంచి ఆలోచనలను కలిగియున్నా, దేవుని యెడల భక్తి కలిగియున్నా, లేక దేవుని వాక్య జ్ఞానము కలిగియున్నా, ఏ ఒక్కరు కూడా ప్రవక్త కాలేరు.

దేవుని ద్వారా పిలువబడుటతో పాటుగా, పాత నిబంధన ప్రవక్తలకు మాట్లాడుటకు దేవుని వాక్కు ఇవ్వబడాలి.

## ఇవ్వబడిన దేవుని వాక్కు

దేవుడు ఆజ్ఞాపించినదానిని మాట్లాడుటకు పరిశుద్ధాత్మ ప్రవక్తలను ప్రేరేపించాడు. నిజమైన ప్రవక్తలు ప్రవచించినప్పుడు వారు మరి ఏమి చేయగలిగేవారు కాదు. కాని లేఖనములోని పలువురు ప్రవక్తలు మాట్లాడిన తీరును మనము పోల్చి చూసినప్పుడు, దైవిక ప్రేరేపణ అనగా ప్రవక్తలకు తమ మాటల మీద నియంత్రణ లేదని అర్థము కాదని మనము చూస్తాము. భిన్నముగా, పరిశుద్ధాత్ముడు తన ప్రవచన సందేశమును వారి ద్వారా తప్పులేని విధముగా అందిస్తుండగా ఆయన ప్రవక్తల యొక్క వ్యక్తిత్వాలను మరియు దృష్టికోణాలను ఉపయోగించుకున్నాడు. ఈ విధంగా, ప్రవచనము యొక్క ప్రేరణ ఇతర లేఖన భాగాములన్నిటి యొక్క ప్రేరణను పోలియున్నది.

పరిశుద్ధాత్మ ప్రవక్తలను ప్రేరేపించిన విధానమును గూర్చి 2 పేతురు 1:20-21లో పేతురు మాట్లాడిన విధానమును వినండి:

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21).

ఇక్కడ మనము చూస్తున్నట్లు, పాత నిబంధనలోని నిజమైన ప్రవక్తల యొక్క మాటలను పరిశుద్ధాత్ముడు పర్యవేక్షించాడు. వారి మాటలు అధికారము గలవని మరియు తప్పులు లేనివని ఇది నిర్ధారించింది.

> పరిశుద్ధాత్ముడు ఆయన కార్యము చేయుచున్న ప్రవక్త యొక్క వ్యక్తిత్వమును మరియు దృష్టికోణమును ఉపయోగించుకొని కార్యము చేశాడు. మరియు దీనిని సాంప్రదాయిక ఆకారములో వేదాంతపరముగా "కర్బన సంబంధమైన ప్రేరణ" అని అర్థము చేసుకోవచ్చని నా అభిప్రాయం, అనగా దేవుడు తన సేవకుల ద్వారా, తన ప్రవక్తల ద్వారా కార్యములు చేస్తూ, వారి వ్యక్తిత్వాలను, వారి దృష్టికోణమును, వారి విద్యను మరియు విద్య లేమిని తన ఉద్దేశముల కొరకు ఉపయోగించుకుంటాడు. ఇక్కడ ఒకరు పరిశుద్ధపరచబడుట అను సిద్ధాంతమును ఉపయోగించి దేవుడు మానవ, భూలోక సంబంధమైన భౌతిక విషయములను తీసుకొని, తన సొంత ఉద్దేశముల కొరకు తన సొంత కార్యముల కొరకు పవిత్రపరుస్తాడని మరియు ప్రవక్తల విషయములో కూడా ఆయన ఇదే చేస్తాడని నేననుకుంటాను. అయితే, ఇలా చెప్పిన తరువాత కూడా, కొన్ని సందర్భాలలో దేవుడు "నీవు వెళ్లి ప్రజలకు ఇలా చెప్పు" అను విధముగా ప్రవక్తలకు నిర్దేశించిన సందర్భాలను కూడా మనము యెషయా లేక యిర్మీయా, లేక యెహెజ్కేలు వంటి ప్రవచన సాహిత్యములో చూడవచ్చు అని నేననుకుంటాను. కాబట్టి, దేవుడు తన ప్రవక్తలకు సూటిగా నిర్దేశించిన సందర్భాలు ప్రవచన సాహిత్యములో ఉన్నాయి, అయితే అదే సమయములో, దేవుడు వారిని ఉన్న విధముగా వాడుకుంటాడు మరియు ఇశ్రాయేలుకు, పురాతన ఇశ్రాయేలుకు, మరియు సంఘమునకు ప్రవచన కార్యములను అందించుటకు ఆయన వారి వ్యక్తిత్వాలను తారుమారు చేయలేదు.
>
> — డా. మార్క్ గిగ్నిల్లియట్

తమ ప్రవచనములను దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణంగా ఉంచుట ద్వారా వారు దేవునికి స్వామిభక్తి చూపాలి అనునది పాత నిబంధన ప్రవక్తలకు ఉండవలసిన మూడవ అర్హత.

## దేవునికి స్వామిభక్తి

ప్రవక్తలు దేవుని యొద్ద నుండి పరోక్షముగా నిర్దేశములను తీసుకొనకపోయినప్పటికీ, వారికి నచ్చినది మాట్లాడుటకు పరిశుద్ధాత్మ వారికి స్వాతంత్ర్యమును ఇవ్వలేదు. దేవుడు ఆజ్ఞాపించిన దానిని వారు మాట్లాడుట మాత్రమే గాక, వారి ప్రవచనములు ఉనికిలో ఉన్న దేవుని ప్రత్యక్షతలకు, ప్రత్యేకముగా లేఖనములో నమోదు చేయబడినవాటికి అనుగుణంగా ఉండునట్లు చూచుకోవాలి.

ద్వితీ. 13:1-4లో మోషే పలికిన మాటలను వినండి:

> ప్రవక్తయేగాని ... నీ యెదుట సూచక క్రియనైనను మహత్కార్యమునైనను చేసి నీవు ఎరుగని యితర దేవతలను అనుసరించి పూజింతము రమ్మని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> చెప్పినయెడల ... ప్రవక్తమాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. ... మీరు మీ దేవుడైన యెహోవాకు లోబడి ఆయనకే భయపడి ఆయన ఆజ్ఞల ననుసరించి ఆయన మాట విని ఆయనను సేవించి ఆయనను హత్తుకొని యుండవలెను (ద్వితీ. 13:1-4).

మోషే ఇక్కడ ఎంతో ప్రాముఖ్యమైన ఒక విషయమును బోధించాడు: ఒక ప్రవక్త అద్భుతములు చేసి భవిష్యత్తును గూర్చి చెప్పగలిగినా సరే, అతని హెచ్చరికలు దేవుని ఆజ్ఞలను ఉల్లంఘిస్తే అతనిని తిరస్కరించాలి.

ఇదే ఉద్ఘాటనను మనము విలాప. 2:13-14లో చూస్తాము, అక్కడ అబద్ధ ప్రవక్తలు ఇశ్రాయేలును తప్పు దోవ పట్టించారని యిర్మీయా విలపించాడు. ఈ ప్రవక్తలు "పాపమును బట్టబయలు చేయుటలో విఫలమయ్యారని" యిర్మీయా సెలవిచ్చాడు, అనగా ప్రజలు దేవుని ధర్మశాస్త్రమును ఉల్లంఘించుటను వారు సమర్థించారు. ప్రజలను దేవుని నిబంధనకు బాధ్యులుగా ఎంచకుండా, వారు అవిధేయతను ప్రోత్సహించారు. ఈ విధంగా, వారు అబద్ధ ప్రవక్తలని కనుపరచారు.

చివరిగా, వారి ప్రవచనములు నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి అనేది పాత నిబంధన ప్రవక్తలకు ఉండవలసిన నాల్గవ అర్హత. అనగా, వారి ప్రవచనములు నిజమవ్వాలి.

## నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి

ద్వితీ. 18:22లో మోషే పలికిన మాటలను వినండి:

> ప్రవక్త యెహోవా నామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగక పోయిన యెడలను ఎన్నడును నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు, ఆ ప్రవక్త అహంకారముచేతనే దాని చెప్పెనుగనుక దానికి భయపడవద్దు (ద్వితీ. 18:22).

దేవుని ప్రవక్తల మాటలన్నీ ఆధారయోగ్యమైయున్నవి, ఎందుకనగా వారు దేవుని మాటలను ఖచ్చితముగా మాట్లాడారు, మరియు ఆ వాక్యము యొక్క స్వభావము మరియు నిబంధనా వాగ్దానములు సంపూర్ణంగా నమ్మదగినవి. నిజమైన ప్రవచనములు మారనివి ఎందుకంటే ఆయనకు తోచిన విధముగా వాటిని నెరవేర్చు శక్తి మరియు అధికారము దేవునికి ఉన్నది, మరియు ఆయన తన మాటను నెరవేర్చుటకు సమర్పణ కలిగియున్నాడు.

కొన్నిసార్లు, ప్రవచనములు త్వరిత నెరవేర్పు ద్వారా నిర్ధారించబడతాయి. ఉదాహరణకు, 1 రాజులు 17:1లో, తాను మరల పలుకు వరకు వర్షముగాని మంచుగాని ఉండదని ప్రవక్తయైన ఏలీయా ప్రకటించాడు. 1 రాజులు 18లో వ్రాయబడియున్నట్లు, మూడు సంవత్సరముల తరువాత దేవుడు కరవును ఆపు వరకు వర్షము పడలేదు. మరియు 2 రాజులు 7:17-20లో, రాజు యొక్క అధికారి మరణిస్తాడని ఎలీషా పలికిన ప్రవచనము వెంటనే నెరవేరింది.

మరికొన్ని సందర్భాలలో, ప్రవచన నెరవేర్పులు అంత త్వరగా జరగలేదు. ఉదాహరణకు, సుమారుగా క్రీ.పూ. 930లో దావీదు కుటుంబమునకు నమ్మకమైన వారసునిగా ఉండు యోషీయా యొక్క జననమును ఒక నిజమైన ప్రవక్త ప్రవచించాడు. ఈ ప్రవచనము 1 రాజులు 13:2లో నమోదు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చేయబడింది. అయితే వాగ్దానము చేయబడిన బాలుడైన యోషీయా క్రీ.పూ. 630 వరకు జన్మించలేదు — ప్రవచనము తరువాత సుమారుగా 300 సంవత్సరములకు — దీనిని మనము 2 రాజులు 22:1లో చదువుతాము. మరియు యేసు జననమును గూర్చిన ప్రవచనములు నెరవేరుటకు ఇంకా ఎక్కువ కాలము పట్టింది.

ఇప్పుడు, నిజమైన ప్రవక్తల యొక్క మాటలు కూడా వారు చెప్పిన విధముగా నెరవేరలేదు అని చెప్పుటకు మనము కొంత సమయమును కేటాయించాలి. అయితే మోషే యొక్క బోధన వెలుగులో, ఇది ఎలా సాధ్యం? ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు, మనము పాత నిబంధన ప్రవచనమును చదువునప్పుడు, వారి ప్రవచనము గూర్చి మనము తప్పుగా అర్థము చేసుకుంటామని గ్రహించుట చాలా అవసరము. ప్రవక్తలు భవిష్యత్తులో జరుగబోవు కార్యములను గూర్చి ఉన్నవి ఉన్నట్టుగా ప్రకటిస్తారని అనేకమంది ఆలోచించునప్పటికీ, వాస్తవానికి, అన్ని సందర్భాలలో ఇది వాస్తవం కాదు.

చాలా వరకు, ప్రజలు పాపములో కొనసాగితే శాపములు వస్తాయని ప్రవక్తలు హెచ్చరించారు, మరియు ప్రజలు నమ్మకముగా ఉంటె వారికి దీవెనలు కలుగుతాయని వారు తెలియజేశారు. తమ పాపములను ఒప్పుకొనునట్లు మరియు దేవునికి ఆయన నిబంధనకు నమ్మకముగా ఉండునట్లు ప్రజలను ప్రేరేపించుట ఈ ప్రవచనముల యొక్క లక్ష్యమైయున్నది. దేవుడు ఒక కార్యమును చేయుటకు పూనుకున్నాడు అని నిజమైన ప్రవక్తలు సూచించినప్పుడు మాత్రమే వారి ప్రవచనములు నిశ్చయమైనవిగా ఉన్నాయి.

ఫలితంగా, ప్రజలు తమ అలవాట్లను మార్చుకొని ప్రవచనముల యొక్క ఫలితములను నియంత్రించుట ప్రవచనముల నెరవేర్పుకు ఒక సరియైన మార్గమైయున్నది. ఈ సందర్భాలలో, ప్రవచనముల యొక్క హెచ్చరికలు లేక ప్రతిపాదనలు ప్రస్తావించబడిన విధముగా నెరవేర్పును పొందనప్పటికీ అవి సరిగానే నెరవేర్చబడినవి.

దీనికి లేఖనములో అనేక ఉదాహరణలు ఉన్నాయి, అయితే ఒక మౌలికమైన నియమము యిర్మీయా 18:7-10లో వర్ణించబడింది, అక్కడ మనము ఈ విధంగా చదువుతాము:

> దాని పెల్లగింతుననియు, విరుగగొట్టుదుననియు, నశింపజేయుదుననియు ఏదోయొక జనమును గూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పియుండగా ఏ జనమునుగూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనముచేయుట మానినయెడల నేను వారికి చేయనుద్దేశించిన కీడునుగూర్చి సంతాపపడుదును. మరియు కట్టెదననియు, నాటెదననియు ఒక జనమును గూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పియుండగా ఆ జనము నా మాట వినకుండ నా దృష్టికి కీడుచేసినయెడల దానికి చేయదలచిన మేలునుగూర్చి నేను సంతాపపడుదును (యిర్మీయా 18:7-10)

> కాబట్టి, యిర్మీయా 18లో మనకొక నియమము ప్రకటించబడింది, అక్కడ దేవుడు ఇలా సెలవిస్తాడు, "నేను ఏదోయొక రాజ్యమునుగాని ప్రజలను గాని నాశనము చేస్తానని చెప్పియుండగా వారు పశ్చాత్తాపపడినయెడల, నేను చేయనుద్దేశించిన కీడును చేయకుందును." దీనికి వ్యతిరేకము కూడా ఇక్కడ చెప్పబడినది, "నేను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏదోయొక దేశము లేక రాజు లేక ప్రజలకు ఆశీర్వాదమును వాగ్దానము చేసినప్పుడు, వారు నా ఆజ్ఞలను పాటించుట మానిన యెడల, నేను ఆశీర్వాదములు ప్రకటించిన చోటనే కీడును కలిగించెదను." ఈ షరతు ఇక్కడ చాలా స్పష్టముగా ప్రకటించబడిన విధముగా ఈ నియమము పని చేస్తుంది, మరియు ఇది ఇతర లేఖన భాగములలో కూడా, ప్రత్యేకముగా దేవుడు ఆశీర్వాదములను లేక కీడును వాగ్దానము చేసిన చోట్ల కూడా జరుగుతుంది, దీనికి ఉత్తమమైన ఉదాహరణను మనము యోనా గ్రంథములో చూస్తాము, అక్కడ నినెవే పట్టణమునకు తీర్పును ప్రకటించమని దేవుడు యోనాను పంపుతాడు. యోనా ఇలా చేసినప్పుడు నినెవే పట్టణ ప్రజలు పశ్చాత్తాపపడి, మానవ మారుమనస్సుకు మాదిరిని చూపారు, మరియు దీనిని దేవుడు మొదటిగా వారి హృదయాలలో పురికొల్పాలనుకున్నాడు అనిపిస్తుంది.

— డా. రోబ్ లిస్టర్

ఏదో ఒక విధముగా, నిజమైన ప్రవక్తల యొక్క మాటలు ఎల్లప్పుడు నెరవేర్చబడతాయి. కొన్నిసార్లు అవి ఉన్నవి ఉన్నట్లుగా జరుగుతాయి. మరికొన్నిసార్లు, మానవులు ప్రవచనములకు స్పందించుట ద్వారా వేరొక ఫలితమును కలిగిస్తారు. కాని అన్ని సందర్భాలలో, నిజమైన ప్రవచనము యొక్క ఫలితములు ఎల్లప్పుడు దేవుని నిబంధన మరియు స్వభావమునకు అనుగుణంగా ఉంటాయి, మరియు ఆయన నిజమైన ప్రవక్తల యొక్క పరిచర్యను నిర్ధారిస్తాయి.

ఏ ప్రవక్తలు నిజముగా దేవుని కొరకు మాట్లాడారు అని దేవుని ప్రజలు గుర్తించుట కొరకు మోషే ప్రవక్త స్థానమునకు ఉండవలసిన అర్హతలను వివరించాడు. వారు నిజమైన ప్రవక్తల యొక్క సందేశములను విని దేవుని నిబంధనకు నమ్మకముగా జీవించాలని ఆయన కోరాడు కాబట్టి ఆయన ఈ విధంగా చేశాడు. మనము కూడా ఈ అర్హతలను మనస్సులో ఉంచుకొనుట ఎంతో అవసరమైయున్నది, ఎందుకంటే క్రొత్త నిబంధన యుగములో దేవుని ప్రవక్తగా పని చేయుటకు యేసు కూడా ఇవే అర్హతలను కలిగియున్నాడు.

ప్రవక్తల యొక్క అర్హతలను చూశాము కాబట్టి, ఇప్పుడు వారి స్థానము యొక్క కార్యములను చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## కార్యములు

ప్రవక్తల కార్యములలోని మూడు అంశములను మనము ప్రస్తావిద్దాము. మొదటిగా, వారి అధికారమును గూర్చి మనము మాట్లాడదాము. రెండవదిగా, వారి పనిని చూద్దాము. మరియు మూడవదిగా, వారు పనిని చేయుటకు ఉపయోగించిన విధానములను చూద్దాము. మొదటిగా అధికారమును చూద్దాము.

## అధికారము

ఈ పాఠం యొక్క ఆరంభములో మనము ప్రస్తావించినట్లు, ఒక ప్రవక్త అనగా:

> పాపమునకు కలుగు తీర్పును గూర్చి హెచ్చరిస్తూ, ఆశీర్వాదములను కలిగించు విధముగా దేవునికి నమ్మకమైన పరిచర్య చేయునట్లు ప్రోత్సహిస్తూ దేవుని వాక్యమును ప్రకటించు మరియు అనువర్తించు దేవుని నిబంధనా రాయబారి.

పాత నిబంధనలో, తన ప్రజలను నిబంధనల ద్వారా పాలించిన గొప్ప రాజుగా దేవుడు పరిచయం చేయబడ్డాడు. మరియు ఆయన ప్రవక్తలు దేవుడు వారికి పరలోక ప్రాంగణములో బయలుపరచిన వాటిని వివరించిన ఈ నిబంధనల యొక్క రాయబారులైయున్నారు.

పురాతన పశ్చిమ ఆసియాలో, బలమైన చక్రవర్తులు లేక "ప్రభువులు" చిన్న దేశములను లేక "సామంత రాజులను" దూరమున ఉన్న రాజధానిలో ఉండి పాలించేవారు. ఈ ప్రభువులు తమ సామంత రాజులతో ఒక ఒప్పందమును కుదుర్చుకునేవారు మరియు అది వారి మధ్య అనుబంధమునకు షరతుగా ఉండేవి. సామాన్యంగా, బైబిలు ఇట్టి ఒప్పందమును నిబంధన అని పిలుస్తుంది.

ఈ నిబంధనలను ఉపయోగించుటకు మరియు అమలు చేయుటకు, ప్రభువులు తమ పేరట మాట్లాడుట కొరకు మరియు వారి అధికారమును ఉపయోగించుటకు కొంత మంది రాయబారులను నియమించేవారు. సామంత దేశమునకు ఒప్పందములోని షరతులను జ్ఞాపకము చేయుట, ఒప్పందములోని షరతులను ఉల్లంఘిస్తే శాపములు వస్తాయని హెచ్చరించుట, మరియు ఒప్పందములోని ఆశీర్వాదములను పొందుకొనుటకు ఈ షరతులను అంగీకరించాలని సామంతులను ప్రోత్సహించుట రాయబారి పనియైయున్నది.

ఈ పురాతన పశ్చిమ ఆసియా యొక్క చరిత్రను తెలుసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే పాత నిబంధనలో దేవుడు తరచుగా ఆయన ప్రజలతో ఉన్న అనుబంధమును ప్రభువు-సామంత మధ్య ఉన్న నిబంధనా షరతుల వెలుగులో వర్ణించాడు. మరియు ఒక ప్రభువుగా, ఆయన నిబంధనలోని షరతులను తన సామంత ప్రజలకు జ్ఞాపకము చేయుటకు ఆయన ప్రవక్తలను అధికారిక రాయబారులుగా నియమించాడు.

ప్రవక్తలు దేవుని రాయబారులు కాబట్టి, దేవుడు స్వయంగా మాట్లాడినట్లుగా ఆ మాటలను వారు స్వీకరించాలి. ఇశ్రాయేలు ప్రజలకు స్పందనగా దేవుని ఆలోచనలను మరియు తలంపులను ప్రవక్తలు సరియైన విధముగా ప్రకటించునట్లు పరిశుద్ధాత్మ వారిని ప్రేరేపించాడు. ఈ విధముగా, తన ప్రవక్తలంతా ఆయనకు ప్రాతినిధ్యం వహించినప్పుడు ఎల్లప్పుడూ అధికారికముగా సత్యమును మాట్లాడునట్లు దేవుడు చూచుకున్నాడు.

> నిజమైన ప్రవక్తల యొక్క మాటలను మనము తీవ్రంగా ఎందుకు తీసుకుంటాము? ఎందుకంటే నిజమైన ప్రవక్తలు దేవుని రాయబారులుగా ఆయన కొరకు మాట్లాడతారు. కాబట్టి, వారి మాటలను మనము జాగ్రత్తగా పరిగణించకపోతే, బైబిలు వర్ణించునట్లు మనము హృదయములోను చెవులలోను సున్నతిలేనివారము. అనగా మన హృదయములు మారలేదని అర్థం. వాస్తవానికి,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మనము దేవునికి తిరుగుబాటు చేయుచున్నాము. ఆ విధంగా, ప్రవక్తల యొక్క మాటలను వినుటకు మనము నిరాకరిస్తే, మనము దేవుని వాక్యమును వినుటను నిరాకరిస్తున్నాము. మరియు మనము స్వయంగా దేవునికి విరోధముగా తిరుగుబాటు చేస్తున్నాము. ఈ విధంగా, ఇది చాలా తీవ్రమైన సమస్యై ఉన్నది.
>
> — డా. పీటర్ చౌ, అనువాదం

ప్రవక్తల అధికారమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, ఆయన ప్రవక్తలకు దేవుడు పురమాయించిన పనిని ఇప్పుడు మనము చూద్దాము.

## పని

ప్రవక్తల యొక్క పనిని అర్థము చేసుకొనుటకు, పురాతన పశ్చిమ ఆసియాలోని మరొక ప్రభువు-సామంత ఒప్పందమును చూద్దాము. పురాతన పశ్చిమ ఆసియాలో ప్రభువులు సామంత రాజ్యముల మీద నిబంధనలను మోపినప్పుడు, ఆ నిబంధనలు వారి మధ్య ఉన్న షరతులను స్పష్టముగా తెలియజేసేవి. దానిలో ఇవి ఉండేవి: మునుపటి కాలములో ప్రభువు చేసిన దయార్థ కార్యములు, అనగా సామంతుల కొరకు ప్రభువు ఇంతకు ముందు చేసిన మంచి పనులు; ప్రభువు పట్ల సామంతులు చూపవలసిన స్వామిభక్తి, దీనిలో సామంతులు అనుసరించవలసిన అనేక నియమములు లేక షరతులు ఉండేవి; ఒప్పందములోని షరతులకు విధేయత లేక అవిధేయతల ఆధారంగా సామంతులు ఎదుర్కొను పరిణామాలు, అనగా, సామంత రాజు షరతులకు విధేయుడైన యెడల ఆశీర్వాదములు, మరియు సామంత రాజు షరతులకు అవిధేయుడైన యెడల శిక్ష లేక శాపములు.

మరియు ఆయన నిబంధన ప్రజలతో దేవుడు కలిగియున్న అనుబంధము విషయములో కూడా ఇవే క్రియాశీలకములు నిజమైయున్నాయి. కాబట్టి, దేవుని యొక్క నిబంధనా రాయబారులుగా, ఆయన నిబంధన యొక్క వివరాలను దేవుని ప్రజలకు జ్ఞాపకము చేయు, మరియు కీడు కలుగు బెదిరింపులను మరియు ఆశీర్వాదములు కలిగించు విషయములను ఉపయోగిస్తూ దానిలోని షరతులను పాటించునట్లు వారిని ప్రోత్సహించు పని ప్రవక్తలకు అప్పగించబడింది.

దేవుని ఎదుట ఇశ్రాయేలు మంచిగా నిలబడినప్పుడు, నమ్మకముగా ఓరిమితో ఎదురుచూడమని ప్రోత్సహించుటకు వారి కార్యముల యొక్క పరిణామములను ప్రవక్తలు జ్ఞాపకము చేశారు. దీనికి ఉదాహరణలను మనము యిర్మీయా 7:5-7, 21:12, మరియు 22:4-5లో మనము చూడవచ్చు.

నిబంధనా షరతులను తీవ్రంగా లేక తరచుగా వ్యతిరేకించుట ద్వారా దేవుని ఎదుట ఇశ్రాయేలు నిలువలేకపోయినప్పుడు, ప్రవక్తలు వారిపైన తిరుగుబాటు చేశారు మరియు విరోధమును మోపారు. వారిని మారుమనస్సులోనికి నడిపించుటకు వారు ఇశ్రాయేలు యొక్క పాపములను వివరించి నిబంధనా ప్రజలకు శాపములను జ్ఞాపకము చేశారు. దీనికి ఉదాహరణలను యిర్మీయా 8 మరియు ఆమోసు 4:1-3 వంటి చోట్ల మనము చూస్తాము. మరియు అనేక ఇతర సందర్భాలలో, ఇశ్రాయేలు దేశము పశ్చాత్తాప సందేశమును అంగీకరించిన యెడల ప్రవక్తలు ఇశ్రాయేలుకు ఆశీర్వాదములను కూడా ప్రతిపాదించారు. ఇలాంటి ప్రవచనమును మనము యోవేలు 2:12-17 మరియు అనేక ఇతర చోట్ల చూస్తాము.

ఇప్పుడు మనము బైబిలు ప్రవక్తల యొక్క అధికారమును మరియు పనిని చూశాము కాబట్టి, తమ పనిని పూర్తి చేయుటకు వారు ఉపయోగించిన విధానములను క్లుప్తంగా ప్రస్తావిద్దాము.

## విధానములు

నిస్సందేహముగా, తమ పనిని ముగించుటకు ప్రవక్తలు అత్యంత సాధారణంగా మాట్లాడుటను ఉపయోగించారు. ఆయన ప్రజలకు దేవుని వాక్యమును ప్రకటించుట ద్వారా ప్రవక్తలు ప్రాథమికముగా తమ పనిని జరిగించారు. వారు ప్రజల పాపములను ఎత్తి చూపారు, విధేయత చూపమని వారిని ఆజ్ఞాపించి, ఓరిమి కలిగియుండమని వారిని ప్రోత్సహించి, తీర్పును గూర్చి వారిని హెచ్చరించి, వారికి ఆశీర్వాదములను ప్రతిపాదించారు. వారు ఉపమానములను చెప్పారు. భవిష్యత్తును గూర్చి ప్రవచించారు. వారు ప్రార్థించారు. వారు దేవుని ప్రజల కొరకు విజ్ఞాపన కూడా చేశారు. దీనిని మనము లేఖనములో వందల సార్లు చూస్తాము. అంతేగాక, అనేకమంది ప్రవక్తలు తమ మాటలను వ్రాశారు కూడా, అందుకనే బైబిలులో మనము అనేక ప్రవచన పుస్తకాలను మరియు ఇతర రచనలను చూస్తాము.

కాని మౌఖిక సంభాషణ మాత్రమే కాకుండా విశేషమైన కార్యముల మీద ఆధారపడిన ఇతర పద్ధతులను కూడా ప్రవక్తలు ఉపయోగించారు. ఉదాహరణకు, పరిశుద్ధాత్మ కొంత మంది ప్రవక్తలకు ప్రవచన చిహ్నములను మరియు అద్భుతములను చేయు శక్తిని ఇచ్చాడు. ఈ అద్భుత కార్యములు దేవుని రాయబారులుగా ప్రవక్తల యొక్క నిజాయితీకి సాక్ష్యమిచ్చి, ప్రవక్తలు ప్రకటించిన హెచ్చరికలు మరియు ప్రతిపాదనల వెనుక ఉన్న దేవుని ఉద్దేశమును కనుపరచాయి.

ఒక ఉదాహరణగా, ప్రవక్తయైన మోషే దేవుని చిత్తమును ఇశ్రాయేలీయులకు మరియు ఐగుప్తీయులకు ప్రకటించాడు, మరియు ఆయన మాటలతో పాటు లెక్కకు మించిన ఆశ్చర్య కార్యములు మరియు చిహ్నములు జరిగాయి, ఐగుప్తు మీద పది తెగుళ్లు, యెర్ర సముద్రమును పాయలు చేయుట, మరియు నిర్గమకాండము, లేవీయకాండము, మరియు సంఖ్యాకాండములలో నమోదు చేయబడిన అనేక ఆశ్చర్యకార్యములు. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా జరిగిన ఈ ఆశ్చర్య కార్యములు మోషే నిజమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చాయి, మరియు ఆయనకు విధేయులుకమ్మని ఐగుప్తీయులను మరియు ఇశ్రాయేలీయులను హెచ్చరించాయి.

ప్రవక్తలైన ఏలీయా మరియు ఎలీషా పరిచర్యలలో కూడా అనేక అద్భుత కార్యములు జరిగాయి, వీటిని మనము 1 రాజులు 17 నుండి 2 రాజులు 13 మధ్య అధ్యాయములలో చూస్తాము.1 సమూ. 12లో ఉరుములు మరియు వర్షమును పిలచునటువంటి ఆశ్చర్య కార్యములను ప్రవక్తయైన సమూయేలు కూడా చేశాడు. రాజైన యరొబాము యొక్క చేతిని ఎండగొట్టుట ద్వారా 1 రాజులు 13లో ఒక పేరు తెలియని ప్రవక్త అద్భుత కార్యమును చేశాడు.

ఈ ఆశ్చర్య కార్యములతో పాటు, అనేకమంది ప్రవక్తలు తమ వాక్య సందేశములను నిర్ధారించుట కొరకు చిహ్నాత్మక కార్యములను కూడా చేశారు. ఆయన నిబంధనా నియమాలను పాటించమని దేవుని ప్రజలను కోరుట ద్వారా వారు ఆత్మీయ పోరాటాలలో కూడా పాలుపంచుకున్నారు.

ప్రవక్తలను దేవుని నిబంధనా రాయబారులుగా చూచుట, బైబిలులోని శాపముల హెచ్చరికలు మరియు ఆశీర్వాదముల ప్రతిపాదనలు దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య ఉన్న నిబంధనా అనుబంధము మీద ఆధారపడియున్నాయని అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు తన ప్రజలతో వ్యవహరించుటలో నిలకడలేనివాడు కాదు; ఆయన అస్సలు ఊహించలేని మార్గములలో కార్యములు చేయువాడు కాదు. బదులుగా, ఆయన తన నిబంధనా షరతులను అమలు చేయాలని ఆశపడతాడు — మరియు ఈ షరతులు రహస్యమైనవి కావు. ఆయన దయతో తన ధర్మశాస్త్రమును మనకు ఇస్తాడు, మరియు మారుతున్న మన పరిస్థితులకు వాటిని ఎలా అన్వయించాలో తెలుపుటకు ఆయన రాయబారులను పంపాడు. ఆయన ఎదుట నమ్మకముగా నడవాలని, ఆయన ఆశీర్వాదములను అనుభవించాలని, మరియు రాజ్యము కొరకు ఆయన లక్ష్యములను నెరవేర్చాలని ఆయన కోరుకుంటాడు కాబట్టి ఆయన కోరుచున్న అర్హతలను తన ప్రజల కొరకు సులభతరం చేస్తాడు.

ఇప్పటి వరకు మనము ప్రవక్త స్థానము యొక్క అర్హతలు మరియు కార్యములను చూశాము కాబట్టి, భవిష్యత్ ప్రవచన పరిచర్యల కొరకు పాత నిబంధన సృష్టించిన ఆకాంక్షల వైపుకు మన దృష్టిని మళ్లించుదాము.

## ఆకాంక్షలు

ప్రవక్త స్థానము యొక్క భవిష్యత్తు కొరకు పాత నిబంధన కలిగియున్న ఆకాంక్షలు రెండు విధములుగా ఉన్నాయి. ఒక వైపు, కొన్ని ఆకాంక్షలు ఈ స్థానము యొక్క చారిత్రిక అభివృద్ధి యొక్క స్వభావము మీద ఆధారపడి సృష్టించబడినవి. మరొక వైపు, రానున్న ప్రవక్తలను గూర్చిన విశేషమైన ప్రవచనముల మీద ఆధారపడి ఇతర ఆకాంక్షలు సృష్టించబడినవి. మనము ఈ రెండు రకముల ఆకాంక్షలను చూద్దాము, ప్రవక్త స్థానము యొక్క చారిత్రిక అభివృద్ధి మీద ఆధారపడినవాటితో ఆరంభిద్దాము.

### చారిత్రిక అభివృద్ధి

మానవాళితో దేవుని యొక్క అనుబంధము ఎల్లప్పుడు ఆయన నిబంధనల ఆధారంగా నియంత్రించబడినది కాబట్టి, ఆ నిబంధనల యొక్క షరతులను ప్రజలకు జ్ఞాపకము చేయుటకు ప్రవక్తలు ఎల్లప్పుడు ఒక పాత్రను పోషించారు. అయితే చరిత్ర అంతటిలో ఈ పాత్ర కొన్నికొన్ని సార్లు మారింది. దేవుని రాజ్యము మారుతూ చరిత్ర యంతట ఎదగగా, మారుతున్న అవసరతలను చేరుకొనుటకు ప్రవక్తల యొక్క పాత్ర సవరించబడింది.

చరిత్రలోని నాలుగు వేర్వేరు కాలములలో ప్రవక్తల యొక్క పాత్రను మనము పరిగణిద్దాము, ఇశ్రాయేలుకు రాజు నియమింపబడక ముందు ఉన్న సుదీర్ఘమైన చరిత్రా కాలమును మనము చూద్దాము, దీనిని మనము రాజరికమునకు-మునుపు అని పిలుద్దాము.

రాజరికమునకు-మునుపు. ఇది దేవుడు ఆదాము, నోవహు, అబ్రాహాము మరియు మోషేలతో చేసిన నిబంధనల కాలము. రాజరికమునకు మునుపు ఉన్న కాలము యొక్క ఆరంభములో దేవుని రాజ్యము మిగిలిన లోకమంతటికి వేరుగా ఒక దేశములో ప్రత్యేకపరచబడలేదు. మరియు అబ్రాహాము కాలములో దేశమును వేరుపరచిన తరువాత కూడా రాజు ఉండేవాడు కాదు. ఈ కాలములో, ప్రవక్తలు అనేక రకముల పనులు చేసేవారు మరియు వారికి అనేక వివరణాత్మక బిరుదులు ఉండేవి. సాధారణంగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వారు దేవునితో మాట్లాడారు, దర్శనములను పొందారు, మరియు మానవాళిని దేవుని నిబంధనలకు బాధ్యులుగా ఎంచారు అని మనము చెప్పవచ్చు.

ఉదాహరణకు, దేవుడు లోకమును సృష్టించినప్పుడు, ఆదాము హవ్వలతో ఆయన సూటిగా మాట్లాడేవాడు; దేవునితో నడుచుచు మరియు మాట్లాడుతూ వారు తమ ప్రత్యక్షతను పొందేవారు, దీనిని మనము ఆదికాండము 2-3లో చదువుతాము. తమ పిల్లలకు దేవునిని గూర్చి ఆయన నిబంధనను గూర్చి బోధించుట ద్వారా వారు తమ ప్రవక్త పాత్రను నెరవేర్చారు. మరియు హనోకు వంటి వారి వారసులలో కూడా కొందరు దేవునితో ఇదే అనుబంధమును కలిగియుండిరి, దీనిని గూర్చి మనము ఆది. 5:24లో చదువుతాము.

నోవహు దినములలో, దేవుడు నోవహుతో కూడా సూటిగా మాట్లాడాడు, దీనిని మనము ఆది. 6-9లో చదువుతాము. అయితే లోకమునకు విరోధముగా నిబంధనా శిక్షను ప్రకటించమని కూడా ఆయన నోవహును పిలచాడు ఎందుకంటే వారు ఆయనకు విరోధముగా ఘోరముగా పాపము చేశారు, దీనిని గూర్చి 2 పేతురు 2:5లో పేతురు బోధించుచున్నాడు. దీనిని మించి, ఓడను నిర్మించుట ద్వారా మరియు తన సందేశమును నిర్ధారించుటకు దానిని జంతువులతో నింపుట ద్వారా నోవహు ఒక బహిరంగ ప్రవచన కార్యమును కూడా చేశాడు.

దేవుడు అబ్రాహాముతో కూడా సూటిగా మాట్లాడాడు, మరియు భవిష్యత్తు కొరకు ఆయన కలిగియుండిన ప్రణాళికలను బయలుపరచాడు. దేవునితో ఆయన సంభాషణ ద్వారా మరియు ఆ సంభాషణలను ఇతరులకు తెలియజేయుట ద్వారా, అబ్రాహాము కూడా ఒక ప్రవక్త పాత్రను పోషించాడు, ఇది ఆది. 20:7 వంటి చోట్ల ప్రస్తావించబడింది. అబ్రాహాము వారసులైన ఇస్సాకు, యాకోబు మరియు యోసేపులు కూడా దేవుని ప్రవక్తలుగా సేవ చేశారు. వారు దేవుని నుండి కలలను దర్శనములను మరియు దేవదూతల సందర్శనలను పొందుకున్నారు. ఆయన వాక్యమును వారికి పంచుట ద్వారా, మరియు దేవునికి నమ్మకముగా ఉండమని వారిని హెచ్చరించుట ద్వారా ఈ ప్రవక్తలందరు ప్రజలను దేవుని నిబంధనకు జవాబుదారులుగా ఎంచారు.

మోషే దినములలో, రాజరికమునకు ముందు కాలములోని ప్రవచన కార్యముల యొక్క ప్రాముఖ్యమైన యుగమును మనము కనుగొంటాము. సంఖ్యా. 12:6 ప్రకారం, ఈ కాలములో స్వయంగా మోషే దేవుని యొక్క సర్వశ్రేష్టమైన ప్రవక్తగా ఉండెను. చరిత్రలోని ఈ కాలములో, నిర్గమ. 20-23లో ఉన్న పది ఆజ్ఞలు మరియు నిబంధనా గ్రంథమును దేవుడు తన ప్రజలకు ఇచ్చాడు. నిబంధనను ప్రజలకు వివరించుట ద్వారా, దాని షరతుల ఆధారంగా దానిని నియంత్రించుట ద్వారా, మరియు నిబంధనా శాపములకు బదులుగా నిబంధనా ఆశీర్వాదములను వారు పొందుకొనునట్లు దేవునికి నమ్మకస్తులుగా ఉండమని వారిని హెచ్చరించుట ద్వారా ఈ నిబంధనను ఆచరణలో పెట్టుట మోషే యొక్క బాధ్యతయైయుండెను. మోషే పరిచర్య అంత విశాలముగాను ప్రభావవంతముగాను కాకపోయినా, మోషే సమకాలీనులైన మరియు తరువాత వచ్చిన ఇతర ప్రవక్తలు కూడా ఈ కార్యములను చేయుట కొనసాగించారు.

రాజరికమునకు మునుపటి కాలములో ప్రవక్త స్థానము విశాలమైనదిగా ఉండినప్పటికీ, రాజరిక కాలములో ఇశ్రాయేలు దేశము వాగ్దాన దేశములో స్థిరపరచబడి రాజు యొక్క పాలనలో జీవించుచున్న కాలములో అది అధికారికము చేయబడింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రాజుల పరిపాలన. రాజుల పరిపాలన కాలము ఇశ్రాయేలు యొక్క మొదటి రాజైన సౌలు పాలనతో ఆరంభమైయ్యింది. అయితే అది సౌలు తరువాత రాజైన దావీదు మరియు అతని వారసులతో దగ్గరగా ముడిపడి ఉంది.

రాజులు పాలించిన కాలములో, ప్రవక్త యొక్క స్థానము అధికారము యొక్క కేంద్ర బిందువుల మీద దృష్టి పెట్టింది, ముఖ్యముగా రాజుల ఆస్థానము మరియు యెరూషలేము పట్టణము మీద దృష్టిపెట్టింది, మరియు ప్రవక్తల సంఖ్య పెరిగింది. రాజులు దేవుని సామంత ప్రజలకు కేంద్ర బిందువుగా, దేవుని నిబంధనలోని షరతులను ప్రజలకు జ్ఞాపకము చేయు ప్రవక్తల పని రాజుతో ప్రత్యక్ష సంబంధము ద్వారా నెరవేర్చబడేది.

ఈ కాలములో, దేవుని నమ్మకముగా సేవించుట దేశము యొక్క బాధ్యత అని రాజులకు మరియు వారి ఆస్థానములకు జ్ఞాపకము చేయుట ప్రవక్తల యొక్క ప్రాథమిక బాధ్యతయైయుండినది. ఉదాహరణకు, 1 మరియు 2 రాజులు మరియు 2 దినవృత్తాంతములు ఇశ్రాయేలు మరియు యూదా రాజులు మరియు ప్రవక్తల మధ్య జరిగిన అనేక సంభాషణలను నమోదు చేస్తాయి. అయినను, ప్రవక్తలు ప్రజలతో సామాన్యముగా మాట్లాడారు, మరియు దేవుని నిబంధనా అర్హతలను మరియు వారి ప్రవర్తన యొక్క పరిణామాలను వారికి జ్ఞాపకము చేశారు. ఇశ్రాయేలు మరియు యూదాతో సమాధానము కలిగియుండమని ప్రవక్తలు చుట్టూ ఉన్న దేశములను కూడా ఆజ్ఞాపించారు.

> ఇశ్రాయేలు మరియు యూదాలను బైబిలు రెండు వేర్వేరు రాజ్యములుగా ప్రస్తావించుటకు గల కారణము… అవును, ఆరంభములో అవి ఒకే రాజ్యమైయుండినవి, కాని తరువాత, రాజ్యము సొలొమోను కుమారుడైన రెహబాము కాలములో విభజించబడింది — ఇది సుమారుగా క్రీ.పూ. 920లో జరిగింది —మరియు ఉత్తర రాజ్యములో పది గోత్రములు ఉండేవి; మరియు దక్షిణ రాజ్యములో రెండు గోత్రములు. ఉత్తర రాజ్యమును ఇశ్రాయేలు అని పిలచేవారు. వాటిలో అన్నిటి కంటే పెద్ద గోత్రము ఎఫ్రాయిము, కాని పది గోత్రములను కలిపి ఇశ్రాయేలు అని పిలచేవారు. మరియు దక్షిణ రాజ్యమును యూదా అని పిలచేవారు, మరియు వాటిలో పెద్ద గోత్రము యూదా, మరియు యెరూషలేము దక్షిణ రాజ్యమునకు రాజధానియైయుండెను.
>
> — డా. ఫ్రాంక్ బార్కర్

> సొలొమోను కాలము తరువాత, ఉత్తర రాజ్యము మరియు దక్షిణ రాజ్యము మధ్య విభజన ఏర్పడింది. ఉత్తర రాజ్యమును ఇశ్రాయేలు అని పిలచేవారు, వారికి తమ సొంత ముఖ్య ఆరాధనా కేంద్రము ఉండినది. మరియు దక్షిణ రాజ్యమును యూదా అని పిలచేవారు. రాజ్యములు విడిపోయిన తరువాత పలు ప్రాంతములకు వెళ్లిన ప్రవక్తలను మీరు చూడవచ్చు, ఉదాహరణకు, హోషేయా ఇశ్రాయేలునకు ప్రవక్తగా ఉండగా, యెషయా యూదా దేశమునకు ప్రవక్తగా ఉండెను. తద్వారా

**విభజించబడిన ఉత్తర మరియు దక్షిణ రాజ్యములకు సంబంధించిన సదరు పరిచర్య ఉనికిలో ఉండినది.**

— డా. మార్క్ గిగ్నిల్లియట్

దుఃఖకరముగా, ఇశ్రాయేలు మరియు యూదా దేశములోని రాజులు మరియు ప్రజలు ప్రవక్తలకు విధేయులు కాలేదు. ఫలితంగా, వారు వాగ్దాన దేశము నుండి చెరగొనిపోబడిన నిబంధనా శాపమును అనుభవించారు.

చెర. ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు క్రీ.పూ. 723 లేక 722లో చెరగొనిపోబడి, అష్షూరు దేశమునకు బానిసైయ్యింది. దక్షిణ రాజ్యమైన యూదా క్రీ.పూ. 587 లేక 586లో చెరగొనిపోబడింది మరియు బబులోను దేశమునకు బానిస అయ్యింది.

చెర కాలములో కూడా ప్రవక్త స్థానము దేవుని ప్రజల యొక్క రాజుల వైపు దృష్టిని సారించింది. కాని చరిత్రలోని ఈ కాలములో, రాజు లేడు, కాబట్టి రాజును మరియు రాజ్యమును దేవుని ప్రజలకు మరలా ఇప్పించుట ముఖ్యమైన ధ్యేయంగా మారింది.

ఈ లక్ష్యమును చేరుకొనుటకు, దేవుడు తన నిబంధనా దీవెనలను అనుగ్రహించునట్లు తమ పాపములను ఒప్పుకొని నిబంధనా నమకత్వములోనికి తిరిగి రమ్మని ప్రవక్తలు దేవుని ప్రజలను ప్రోత్సహించారు. ప్రజలు దేవుని యొద్దకు తిరిగివచ్చిన యెడల, ఆయన నిబంధనను పాటించునట్లు ఆయన వారిని బలపరుస్తాడని, తద్వారా వారు మరలా ఆయన నిబంధనా శాపములను అనుభవించరని ప్రవక్తలు ప్రకటించారు. యిర్మీయా 31:33-34లో మనము చదువునట్లు, ఆయన ధర్మశాస్త్రమును అనుసరించి వారు హుషారుగా జీవించునట్లు నిబంధనను మరి ఎన్నడు ఉల్లంఘించకుండా కూడా దేవుడు చేస్తాడు. ఈ పరిచర్య ద్వారా, దావీదు యొక్క నీతిగల వారసుని రాజరికములో రాజ్యమును వాగ్దాన భూమిలో పునరుద్ధరించమని ప్రవక్తలు దేవుని వేడుకున్నారు.

తుదకు, పునరుద్ధరణ కాలములో చెర కాలము పాక్షికముగా ముగింపులోనికి వచ్చింది.

పునరుద్ధరణ. చెర-తరువాత యుగము లేక పునరుద్ధరణ యుగము సుమారుగా క్రీ.పూ. 539 లేక 538లో ఆరంభమైయ్యింది. ఆ కాలములో ఇశ్రాయేలులో లేక యూదాలో ఇంకను రాజు లేడు, కాని యెరూషలేము మరియు దేవాలయము పునర్నిర్మించబడినవి, మరియు అనేక కుటుంబములు వాగ్దాన భూమిలో నివసించుటకు తిరిగివచ్చారు.

అప్పటికి చాలా తక్కువ మంది ప్రవక్తలు ఉండిరి. అయితే హగ్గయి మరియు జెకర్యా వంటి కొంత మంది నమ్మకమైన ప్రవక్తలు దేవునికి నమ్మకముగా ఉండునట్లు వారిని ప్రోత్సహించుటకు నాయకుల మీద మరియు సామన్య ప్రజల మీద తమ నిఘాను ఉంచారు. దేవుడు పునరుద్ధరణ కార్యమును ముగించునట్లు పునరుద్ధరణను ప్రయత్నించు కాలమంతా వారు నమ్మకముగా ఉండాలని దేశమును వారు హెచ్చరించారు. దురదృష్టవశాత్తు, ప్రజలు ప్రవచన హెచ్చరికలను వినలేదు కాబట్టి పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమైయ్యాయి.

పునరుద్ధరణ కాలములో, దావీదు వంశములో ఒకరిని ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యములకు వారసులుగా తిరిగి తెచ్చుట ద్వారా దావీదుతో చేయబడిన వాగ్దానమును దేవుడు నెరవేర్చుతాడనే రాజ్య ఆకాంక్షలు ఉండేవి. జెకర్యా 12-13 వంటి చోట్ల ఈ నిరీక్షణ వ్యక్తపరచబడుటను

మనము చూస్తాము. ఆరంభములో, ప్రజల యొక్క విధేయత దేవుడు వారిని దీవించునట్లు చేస్తుంది అనే నిరీక్షణ ఉండేది. కాని పునరుద్ధరణ విఫలమైన తరువాత, వారి పాపముల మధ్యలో కూడా దేవుడు తన ప్రజలను కనికరించి తన నామ మహిమ నిమిత్తము రాజ్యమును పునరుద్ధరిస్తాడనే విధముగా నిరీక్షణ మారిపోయింది.

ప్రవక్త స్థానము యొక్క చారిత్రిక అభివృద్ధిని అనుసరించుట ద్వారా, పవక్తలు ఎల్లప్పుడు దేవుని ప్రజలను నిబంధన పట్ల జవాబుదారులుగా చేసిన దేవుని యొక్క అధికారిక రాయబారులైయుండిరి అని మనము చూస్తాము. మరియు ఈ స్థిరత్వము భవిష్యత్ ప్రవచన పరిచర్యల కొరకు ఒక ప్రత్యేకమైన ఆకాంక్షను సృష్టించింది. విశేషముగా, దేవుని యొక్క భవిష్యత్ ప్రవక్తలందరు ఆయన అధికారిక రాయబారులై ఉంటారని, మరియు ప్రజల పట్ల దేవుడు చూపిన దయను, వారి యొద్ద నుండి ఆశించబడిన స్వామిభక్తిని, ఆశీర్వాదముల మరియు శాపముల పరిణామములను వారికి జ్ఞాపకము చేయుట వారి పనియై యుండినది అని ఇది సూచిస్తుంది.

అయితే కాలక్రమములో ప్రవక్త స్థానములో కలిగిన మార్పుల ద్వారా కూడా కొన్ని ఆకాంక్షలు సృజించబడినవి. ఆరంభములో, దేవుని ప్రవక్తలు రాజు యొక్క స్థానమునకు దగ్గర సంబంధము కలిగియుండలేదు. అయితే ఇశ్రాయేలుకు రాజు నియమించబడిన తరువాత, ప్రవక్త యొక్క పాత్ర రాజు యొక్క స్థానమునకు దగ్గరగా ముడిపెట్టబడింది, మరియు రాజు స్థానములో కొన్ని ముఖ్యమైన మార్పులు జరిగిన ప్రతి సారి ప్రవక్త స్థానము మీద కూడా వాటి యొక్క ప్రభావము పడింది.

కాబట్టి, క్రొత్త నిబంధన కాలములో ప్రవక్త స్థానము కొరకు ఉన్న ఆకాంక్షలు పాత నిబంధన చరిత్ర యొక్క ఆఖరి ఘడియలలో నుండి, అనగా చెర-తరువాత పునరుద్ధరణ కాలము నుండి, వెలువడడాయని ఇది సూచిస్తుంది, ఆ కాలములో దావీదు వంశపు వాడైన రాజు సింహాసనమును అధిరోహిస్తాడని దేవుని ప్రజలు ఎదురుచూశారు. ప్రత్యేకముగా, భవిష్యత్ ప్రవక్తలు మెస్సీయ రాజుకు స్వాగతం పలికి ఆయనతో కలిసి దేవుని నిబంధనకు నమ్మకత్వమును చూపు నూతన యుగములోనికి నడిపిస్తారనే ఆకాంక్ష ఉండేది.

ఈ స్థానము యొక్క చారిత్రిక అభివృద్ధి మీద ఆధారపడిన భవిష్యత్ ప్రవక్తల కొరకు పాత నిబంధన ఆకాంక్షలతో పాటుగా, రానున్న ప్రవక్తలను గూర్చి చేయబడిన కొన్ని ప్రవచనముల ద్వారా కూడా కొన్ని ఆకాంక్షలు సృష్టించబడినాయి.

## విశేషమైన ప్రవచనములు

భవిష్యత్ ప్రవక్తలను గూర్చి పాత నిబంధన ప్రవచనాలు చాలా ఉన్నాయి కాబట్టి అన్నిటిని ప్రస్తావించుట సాధ్యము కాదు. కాబట్టి ఈ పాఠంలో మన ఉద్దేశముల కొరకు, మన చర్చను కేవలం మూడింటికి మాత్రమే కుదిద్దాము. విశేషమైన ప్రవక్త స్వయంగా దేవుని యొక్క దూతయైయుంటాడనే చెర కాల ప్రవచనమును దేవుడు నెరవేర్చుతాడను నిరీక్షణను మనము మొదట ప్రస్తావిద్దాము.

యెషయా 40:3-5 ప్రకారం, దేవుడు తన శత్రువులను జయించి దావీదు రాజరికమును పునరుద్ధరించుటకు వచ్చుచున్నాడని విశేషమైన ప్రవక్త ప్రకటిస్తాడు. ఈ దూత ప్రత్యక్షమైన తరువాత, పునరుద్ధరణ తథ్యమవుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవదిగా, రాజరికమునకు మునుపు మోషే చేసినట్లే ప్రజలను నీతిగా నడిపించుటకు లేచు మోషే వంటి అంతిమ ప్రవక్త కొరకు ప్రజలు ఎదురుచూశారు. ద్వితీ. 18:18లో యెహోవా మోషేతో పలికిన మాటలను జ్ఞాపకముంచుకోండి.

> వారి సహోదరులలోనుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును (ద్వితీ. 18:18).

> పాత నిబంధనలో, ఆయన చేయు కార్యముల విషయములో, ప్రవక్త, యాజకుడు మరియు రాజుగా ప్రభువైన యేసు క్రీస్తు యొక్క రాక కొరకు ఒక అన్వేషణను మనము చూస్తాము. ద్వితీ. 18లో భవిష్యత్తులో రానున్న మోషే వంటి ప్రవక్తను గూర్చి మాట్లాడు ఒక అతి ప్రాముఖ్యమైన వాక్య భాగమును మనము చూస్తాము. పాత నిబంధన సందర్భములో, మోషే వంటివాడు అనగా మోషేవలె దేవునిని ముఖాముఖిగా కలుసుకొని, దేవుని ప్రత్యక్షతను విశేషముగా పొందినవాడు. వాస్తవానికి, మోషే ప్రవక్తలందరికీ శిఖరముగా ఉన్నాడు. పాత నిబంధనను మీరు అధ్యయనం చేయుచుండగా, ప్రత్యేకముగా ద్వితీ. 34 యొక్క చివరి భాగములో, మోషే వంటి ప్రవక్త ఇప్పటి వరకు పుట్టలేదు అని ఒక ప్రకటన చేయబడింది. మరియు ఇది దేవుని వాక్యమును పలుకు, దేవుని ముఖా ముఖిగా ఎరిగిన మోషే కంటే గొప్ప వాడైన రానున్న వాని కొరకు మనలను సిద్ధపరుస్తుంది, మరియు ఆ సత్యము ప్రభువైన యేసు క్రీస్తులో నెరవేర్చబడింది. యోహాను 1 దీనిని ప్రస్తావిస్తూ, తండ్రిని నిత్యత్వము నుండి ఎరిగిన మన ప్రభువు, మరియు తండ్రి ఆయనను బయలుపరుస్తాడు. అపొ. 3 ఇదే విషయమును గూర్చి మాట్లాడుతూ యేసు దేవుని రాజ్యమును తెచ్చువానిగా ఉండునట్లు ఇది దీని యొక్క నెరవేర్పైయున్నదని చెబుతుంది; ఆయన దేవుని ప్రత్యక్షతను నెరవేర్చుతాడు. ఆయన మోషే యొక్క పాత్రను మరి ఎక్కువగా నెరవేర్చువాడు. మోషేతో సహా ప్రవక్తల ద్వారా మాట్లాడు దేవుడు ఆ ప్రత్యకతను నెరవేర్చు ఆయన కుమారుడైన యేసులో దీనిని పరిపూర్ణం చేశాడని హెబ్రీ 1 విశేషముగా తెలియజేస్తుంది.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్

ఒక స్థాయిలో, దేవుడు మోషే వంటి ప్రవక్తను పంపుతాడని దేవుని ప్రజలు ఎల్లప్పుడూ ఆశించారు. దుఖకరముగా, ఏ పాత నిబంధన ప్రవక్త కూడా మోషే కనుపరచిన ఆత్మీయ వరములనుగాని, లేక దేవుని నిబంధన యొక్క సంపూర్ణ ఆశీర్వాదములనుగాని అదే స్థాయిలో కనుపరచలేకపోయారు. అయితే, పునరుద్ధరణ దినములలో, రాజ్యమును పునరుద్ధరించుటకు దేవుడు తుదకు ఈ ప్రవక్తను పంపుతాడు అనే ఒక నూతనపరచబడిన నిరీక్షణ వెలుగులోకి వచ్చింది.

మూడవదిగా, రాజ్యము భవిష్యత్తులో సంపూర్ణముగా పునరుద్ధరించబడిన తరువాత ప్రవచనము కూడా పునరుద్ధరించబడుతుంది అనే ఒక ఆకాంక్ష కలిగినది. అబద్ధ ప్రవక్తలు దేశములో నుండి తుడిచివేయబడతారు, మరియు నిజమైన ప్రవక్తల యొక్క సంఖ్య పెరుగుతుంది.

పునరుద్ధరణ ప్రవక్తయైన జెకర్యా తన పుస్తకము యొక్క 13:2లో వ్రాసినట్లు:

> **ఇదే సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు ఆ దినమున విగ్రహముల పేళ్లు ఇకను జ్ఞాపకమురాకుండ దేశములోనుండి నేను వాటిని కొట్టివేతును; మరియు ప్రవక్తలను అపవిత్రాత్మను దేశములో లేకుండచేతును (జెకర్యా 13:2).**

అంతేగాక, దేవుని యొక్క సంపూర్ణ నిబంధనా ఆశీర్వాదములను ఉనికిలోకి తెచ్చు నిజమైన ప్రవక్తల యొక్క గుణింపును గూర్చి యోవేలు చేసిన ప్రవచనము యొక్క నెరవేర్పు కొరకు ప్రజలు అప్పటికీ ఎదురుచూస్తున్నారు. యోవేలు 2:28-29లో యోవేలు ఏమని ప్రవచించాడో వినండి:

> **తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవ్వనులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారిమీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును (యోవేలు 2:28-29).**

"తరువాత" అని యోవేలు సంబోధించిన ఈ భవిష్యత్ దినములు అంత్య దినములు లేక చివరి దినములైయున్నవి, అప్పుడు దేవుడు ఆయన రాజ్యమును భూమియందంతట స్థిరముగా స్థాపించి ఆయన ప్రజల మీద తన ఉన్నతమైన దీవెనలను కుమ్మరిస్తాడు. ఆ సమయములో, దేవుని నమ్మకమైన ప్రజల మధ్య ప్రవచనము చాలా సామాన్యమైనదిగా ఉంటుంది అని, వారంతా దేవుని నిబంధనను గూర్చి ప్రకటిస్తూ, ఆరాధించునట్లు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారని ఆకాంక్షించబడింది.

పాత నిబంధన ఇశ్రాయేలు యొక్క నిస్సహాయతతోను మరియు రాజ్య ప్రగతిని గూర్చి నిరీక్షణ లేమితోను ముగుస్తుంది. అయినను, ఆయన రాజ్యమును గూర్చిన పాత నిబంధన ఆకాంక్షలన్ని దేవుడు నెరవేర్చుతాడని, మరియు దీనిని కొంత వరకు ప్రవక్త స్థానము ద్వారా ఆయన సాధిస్తాడని ఇశ్రాయేలులోని నమకమైనవారు నమ్మారు. మరియు మనము చూడబోవుచున్నట్లు, యేసు పరిచర్యలో ఇదే జరిగింది.

దేవుడు తన ప్రవక్తలకు ఇచ్చిన బాధ్యతలు మరియు పరిచర్యకు పాత నిబంధన నేపథ్యమును పరిశీలన చేశాము కాబట్టి, మన రెండవ ముఖ్య అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: యేసు యొక్క వ్యక్తిత్వములో ప్రవచన స్థానము యొక్క నెరవేర్పు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# యేసులో నెరవేర్పు

యేసు దేవుని యొక్క అత్యున్నతమైన ప్రవక్త అని క్రొత్త నిబంధన స్పష్టము చేస్తుంది. దేవుని యొక్క అధికారిక నిబంధనా రాయబారిగా సేవించుటకు ఆయన సంపూర్ణ అర్హత కలిగియున్నాడు. స్థానము యొక్క కార్యములను ఆయన పరిపూర్ణంగా నెరవేర్చుతాడు. మరియు ఆయనలో, పాత నిబంధన ప్రవచన ఆకాంక్షలన్నీ నెరవేరాయి.

ప్రవక్త స్థానమును యేసు నెరవేర్చుట అను మన చర్చలో పాత నిబంధన ప్రవక్తలు మరియు వారి కార్యములను వర్ణించుటకు మనము ఉపయోగించిన అవే విభాగముల మీద దృష్టిపెడదాము: అర్హతలు, కార్యములు, మరియు స్థానము కొరకు ఆకాంక్షలు. మొదటిగా యేసు ప్రవక్త యొక్క అర్హతలను ఎలా కలిగియున్నాడో చూద్దాము.

## అర్హతలు

ఇంతకు ముందు మనము చూసినట్లు ఇశ్రాయేలులోని నిజమైన ప్రవక్తలు నాలుగు అర్హతలను కలిగియుండవలసియుండెను. వారు దేవుని ద్వారా పిలువబడిన వారైయుండాలి. ఆయన ప్రజలతో మాట్లాడుటకు వారికి దేవుని వాక్యము ఇవ్వబడింది. ఆయన ఆజ్ఞాపించిన వాటిని మాత్రమే మాట్లాడుట ద్వారా వారు దేవునికి స్వామిభక్తి చూపించవలసియున్నది. మరియు వారి సందేశములు వాటి యొక్క నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి. మరియు మనము చూడబోవుచున్నట్లు, యేసు ఈ అర్హతలన్నిటిని కలిగియున్నాడు. మొదటిగా, యేసు దేవుని ద్వారా పిలువబడ్డాడు.

### దేవుని ద్వారా పిలువబడినవాడు

ఆయన యొక్క ప్రవక్తగా ఉండుటకు యేసు దేవుని ద్వారా విశేషముగా పిలువబడ్డాడు. ఆయన జననము, బాప్తిస్మము, మరియు రూపాంతరము చుట్టూ ఉన్న సన్నివేశములలో దీనిని మనము స్పష్టముగా చూడవచ్చు.

ఆరంభించుటకు, లూకా 2:30-35లో యేసు జన్మించినప్పుడు ప్రవక్తయైన సుమెయోను పలికిన మాటలను వినండి.

> అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని … ఇదిగో అనేక హృదయాలోచనలు బయలుపడునట్లు, ఇశ్రాయేలులో అనేకులు పడుటకును తిరిగి లేచుటకును వివాదాస్పదమైన గురుతుగా ఈయన నియమింపబడియున్నాడు (లూకా 2:30-35).

యేసు జననము మొదలుకొని, మన ప్రభువు ఆయన ప్రజల కొరకు ప్రవచన ప్రత్యక్షతగాను చిహ్నముగాను పిలువబడాలని సుమెయోను బయలుపరచాడు.

దీనిని మించి, యేసు బాప్తిస్మము పొందినప్పుడు యేసు ప్రవక్తగా పిలువబడినాడని తండ్రియైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ ఇరువురు బయలుపరచారు. మత్తయి 3-4, మార్కు 1, మరియు లూకా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

3-4లో, యేసు విశేషమైన పరిచర్య కొరకు అభిషేకించబడిన దేవుని కుమారుడని చూపుటకు తండ్రియైన దేవుడు వినబడు స్వరముతో మాట్లాడాడు మరియు పరిశుద్ధాత్మ పావురము రూపములో ప్రత్యక్షమయ్యాడు. ఈ అధ్యాయములన్నిటిలో, యేసు యొక్క బాప్తిస్మము మారుమనస్సు మరియు దేవుని రాజ్యము యొక్క రాకను గూర్చిన ప్రవచన సందేశమును ప్రకటించుటకు బహిరంగ పరిచర్య కొరకు ఆయనను వేరుపరచింది.

అయితే యేసును ప్రవక్తగా అత్యంత స్పష్టముగా గుర్తించిన ఒక కార్యము రూపాంతరము, మరియు ఇది మత్తయి 17:2-3లో ఈ విధముగా వర్ణించబడింది:

> [యేసు] ముఖము సూర్యునివలె ప్రకాశించెను; ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను. ఇదిగో మోషేయు ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాటలాడుచుండిరి (మత్తయి 17:2-3).

యేసు పాత నిబంధనలోని అత్యంత గొప్పవారైన ప్రవక్తలతో ప్రత్యక్షమయ్యాడు. ధర్మశాస్త్రమునిచ్చిన మరియు ఆయన ప్రజలకు దేవుని వాక్యమును బోధించువారికి మాదిరిగా ఉన్న మోషే; అద్భుతము చేసిన మరియు తన ప్రసంగము ద్వారా నమ్మకత్వములేని దావీదు కుటుంబమును మారుమనస్సు పొందమని పిలచిన ఏలీయా. ఈ ఇద్దరి మనుష్యుల సన్నిధిలో ఆయన ఉండుట ద్వారానే, యేసు ఒక గొప్ప ప్రవక్తగా కనుపరచబడెను.

అయితే మత్తయి 17:4-5లో తరువాత ఏమి జరిగినదో గమనించండి:

> అప్పుడు పేతురు ప్రభువా, మన మిక్కడ ఉండుట మంచిది; నీకిష్టమైతే ఇక్కడ ... మూడు పర్ణశాలలు కట్టుదునని యేసుతో చెప్పెను. అతడు ఇంకను మాటలాడుచుండగా ఇదిగో ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను; ఇదిగో ఈయన నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి పుట్టెను (మత్తయి 17:4-5).

ప్రవక్తలు ముగ్గురు మాటలు గాక, యేసు చెప్పినది వినమని దేవుడు పేతురుకు మరియు ఇతర శిష్యులకు ఆజ్ఞ ఇచ్చాడు. మోషే ఏలీయాల కంటే ఎక్కువగా వారు ఆయన మాట వినవలసియున్నది. ఈ విధంగా, యేసు అందరి కంటే ఉన్నతమైన ప్రవక్త అని దేవుడు స్వయంగా కనుపరచాడు.

> రూపాంతర కథనములో యేసు మాటలు వినమని దేవుడు శిష్యులను ఆజ్ఞాపించుట లేక కోరుకొనుట చాలా ఆసక్తికరమైన విషయం. ఆయన మోషే లేక ఏలీయాలను విడిచిపెట్టమని వారిని హెచ్చరించలేదుగాని, యేసుకు ప్రాధాన్యతను ఇవ్వమని కోరాడని గుర్తించుట ఇక్కడ చాలా అవసరము. యేసు క్రీస్తు దేవుని ప్రత్యక్షత యొక్క ఉన్నతమైన ఉదాహరణ అనే సత్యమును స్థిరపరచుట ఇక్కడ ముఖ్య ఉద్దేశమని నేననుకుంటాను. మోషేను ధర్మశాస్త్రమునకు కర్తగాను, ఏలీయాను అత్యంత ప్రాముఖ్యమైన ప్రవక్తగాను గుర్తించుట మరియు గౌరవించుట యూదుల పరంపర అయ్యుండినది. దీని అర్థము ధర్మశాస్త్రము

> నిరర్థకమైపోయిందని, లేక ప్రవక్తలు నిరర్థకమైపోయారని కాదు. నిశ్చయముగా, పాత నిబంధనను విడిచిపెట్టాలని మనము కోరము. కాని ఇక్కడ యేసు క్రీస్తు ప్రత్యక్షత యొక్క ఔన్నత్యము, గొప్పతనము మరియు ఉన్నత స్వభావము ఎత్తిచూపబడుతుంది. ఇది హెబ్రీ పత్రిక యొక్క మొదటి అధ్యాయమును పోలియున్నది, అక్కడ దేవుడు మనతో నానా విధాలుగా ఆయన ప్రవక్తల ద్వారా ఇంతకు ముందు మాట్లాడాడుగాని, ఇప్పుడు, మనము పవిత్రమైన సంపూర్ణమైన దానిని పొందుకున్నాము. ఇక్కడ దేవుడు సందేశకుని పంపుట లేదుగాని దేవుడు స్వయంగా మన మధ్యకు వస్తున్నాడు. రూపాంతర ఆజ్ఞలో ఉన్న ముఖ్యమైన సందేశము ఇదే అని నా ఆలోచన.
>
> — డా. గ్లెన్ స్కోర్గి

రెండవ అర్హత విషయములో, మాట్లాడుటకు తనకు దేవుని వాక్యము ఇవ్వబడినదని యేసు ప్రత్యేకముగా సెలవిచ్చాడు.

## ఇవ్వబడిన దేవుని వాక్కు

ఉదాహరణకు, యోహాను 14:24లో యేసు సెలవిచ్చిన మాటలను వినండి:

> మీరు వినుచున్న మాట నామాట కాదు, నన్ను పంపిన తండ్రిదే (యోహాను 14:24).

యోహాను 12:49 మరియు 14:10 వంటి చోట్ల యేసు ఇలాంటి వ్యాఖ్యలనే చేశాడు. వాస్తవానికి, యోహాను 1వ అధ్యాయములో యేసు దేవుని వాక్యమని సంబోధించబడ్డాడు.

> యోహాను 1లో ఉపయోగించిన "వాక్యము" అను మాట, గ్రీకు పదమైన "*లోగోస్*" అని వేదాంతవేత్తలు అనేక సంవత్సరములుగా చర్చించుచున్నారు, మరియు కారణముగా దేవుడు, లేక జ్ఞానముగా దేవుడు అనే ఆలోచనకు ఏదో ఒక గ్రీకు అర్థము ఉండియుంటుంది అను మాట వాస్తవమైనప్పటికీ, ప్రభువు వాక్యము, లేక దేవుని వాక్యము అను మాట పాత నిబంధనలో ఒక ప్రాముఖ్యమైన అంశముగా ఉన్నది, మరియు గ్రీకు తత్వవాదములోని కొన్ని ఊహలను యోహాను ఉపయోగించుచున్నాడనే అనుకుందాం, కాని దానిని అతడు దేవుని వాక్యముగాను, దేవుని బయలుపరచువానిగాను యేసుకు అన్వయిస్తున్నాడు, దేవుడు "వెలుగు కమ్మని" చెప్పగా వెలుగు కలిగింది, మరియు వాక్యము శరీరధారియై మన మధ్యన నివసించగా, పాత నిబంధనలో దేవుడు ఉపయోగించిన సంభాషణా శక్తిని మరియు అధికారమును కలిగియుండి వచ్చాడు అని కూడా యోహాను చెబుతుండవచ్చు.
>
> — డా. సైమన్ వైబర్ట్

> ప్రప్రథమంగా, దేవుని వాక్యమును మనము ఒక వ్యక్తిగా, అనగా ప్రభువైన యేసు క్రీస్తుగా చూడవచ్చు, మరియు రెండవదిగా దేవుని వాక్కుగా కూడా మనము చూడవచ్చు. కాని యోహాను ఆయనను "దేవుని వాక్యము" అని సంబోధించుచున్నాడు. మరియు దీని ద్వారా తండ్రి ఎవరో మనకు తెలియజేయుటలో ప్రభువు యొక్క పాత్రను అతడు బయలుపరచుచున్నాడు. మరియు ఎవ్వరు కూడా ఎన్నడును దేవుని చూడలేదని హెబ్రీ పత్రిక రచయిత చెబుతున్నాడు, కాబట్టి తండ్రి రొమ్మును ఆనుకొనియుండిన యేసు క్రీస్తు వచ్చి ఆయనను మనకు బయలుపరచాడు.
>
> — డా. ల్యారి కాక్రెల్

> యోహాను ఏదైనా సువార్త సంబంధమైన పని చేయుచున్నట్లయితే, అతడు ఆయన దేవుడు అను విషయమును మాత్రమే చెబుతున్నాడు, మరియు దీనిని మీరు నమ్మాలంతే. మరియు అది యోహాను 20:28లో కనిపిస్తుంది, అక్కడ యేసును దేవునిగా చూడాలని, ఆయన మనతో దేవుని వాక్యమును మాట్లాడుచున్నాడని యోహాను కోరాడు. ఆయన దేవుని వాక్యమైయున్నాడు కాబట్టి దానిని మనము నమ్మవచ్చు.
>
> — డా. జాన్ మెకిన్లే

మూడవదిగా, దేవునికి స్వామిభక్తిని చూపు ప్రవక్తల అర్హతను యేసు నెరవేర్చాడు.

## దేవునికి స్వామిభక్తి

ఆయన పరిచర్య అంతటిలో, తాను తండ్రి చిత్తమును నెరవేర్చుచున్నానని యేసు తరచుగా చెప్పాడు. తండ్రి ఆజ్ఞాపించిన వాటిని మాత్రమే ఆయన మాట్లాడాడు మరియు చేశాడు. దీనిని యోహాను 5:19, 30 మరియు 8:28 వంటి అనేక చోట్ల మనము చూస్తాము.

ఆయన మాటలు మరియు కార్యములు ఆయన ముందు వచ్చిన ప్రవక్తల మాటలు మరియు కార్యములను పోలియున్నవని యేసు స్పష్టము చేశాడు. ఉదాహరణకు, మత్తయి 11:9-14లో యేసు బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క మాటలను సమర్థిస్తూ మాట్లాడాడు. మత్తయి 12:38-45లో ఆయన ప్రవక్తయైన యోనా యొక్క మాటలను ఉద్ఘాటించాడు. యెషయా 61ను మరియు అభిషిక్తుడైన ప్రవక్త యొక్క రాకను గూర్చి చేయబడిన వాగ్దానమును నెరవేర్చుచున్నానని చెబుతూ లూకా 4లో ఆయన తన సొంత పరిచర్యను ఆరంభించాడు. వాస్తవానికి, యేసు మరలా మరలా పాత నిబంధన లేఖనమంతటి యొక్క నిజమైన మరియు స్థిరమైన ప్రామాణికతను ఉద్ఘాటించాడు.

మత్తయి 5:17లో ఆయన చెప్పినట్లు:

> ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు (మత్తయి 5:17).

ఇవి మరియు అనేక ఇతర మార్గములలో, తాను మాట్లాడిన మరియు చేసిన ప్రతిది దేవునికి సంపూర్ణ స్వామిభక్తిని కనుపరచింది అని యేసు చూపాడు.

చివరిగా, యేసు పలికిన ప్రవచన సందేశములు నిర్ధారణ పొందుట అను అర్హతను కూడా నెరవేర్చాడు.

## నెరవేర్పు ద్వారా నిర్ధారించబడాలి

ఆయన చేసిన ప్రవచనములు నెరవేర్చబడినవి అని చూపుతూ సువార్తలు తరచుగా యేసు నిజమైన ప్రవక్త అను సత్యమును రుజువు చేశాయి. కొన్నిసార్లు ఆయన మాటలు వెంటనే నెరవేరాయి, ఉదాహరణకు ఆయన ప్రకృతిని శాసించుట, దయ్యములను వెళ్ళగొట్టుట, రోగులను స్వస్థపరచుట, మృతులను లేపుట. ఈ సందర్భాలలో, వాతావరణము, దయ్యములు, అనారోగ్యము, మరియు మరణము సహితము వెంటనే ఆయన అధికారిక, ప్రవచనాత్మక ఆజ్ఞలకు స్పందించాయి. మరికొన్ని సార్లు, ఆయన ప్రవచనములు తరువాత నెరవేరాయి, ఇవి ఆయన భవిష్యత్తును గూర్చి ప్రవచించిన సందర్భాలు.

ఉదాహరణకు, యోహాను 18:9లో, యోహాను ఈ వ్యాఖ్యను చేశాడు:

> నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టుకొనలేదని ఆయన చెప్పిన మాట నెరవేరునట్లు ఈలాగు చెప్పెను (యోహాను 18:9).

ఇక్కడ యోహాను, యోహాను 17:12లోని ప్రధాన యాజక ప్రార్థనలో యేసు చెప్పిన మాటలను సంబోధిస్తూ, యేసు మాటలు నెరవేర్చబడినవని చెప్పాడు.

మరియు అవును, తన మరణ పునరుత్థానములను గూర్చి యేసు చేసిన ప్రవచనములు కూడా నెరవేరాయి, దీనిని మనము మత్తయి 16:21 మరియు 20:18-19, మరియు యోహాను 18:32 వంటి చోట్ల చూస్తాము. ఇటువంటి నెరవేర్పుల ద్వారా, యేసు దేవుని యొక్క నిజమైన ప్రవక్తగా కనుపరచబడ్డాడు.

అయితే యేసు చేసిన ప్రవచనములన్నీ ఆయన జీవిత కాలములో నెరవేర్చబడలేదు. వాటిలో అనేక విషయములు భవిష్యత్తును గూర్చినవి, సుదీర్ఘ భవిష్యత్తును గూర్చినవి. కొన్ని సందర్భాలలో, ఈ ప్రవచనముల యొక్క నెరవేర్పులను గూర్చి చరిత్రలోని ఇతర చోట్ల నమోదు చేయబడింది.

ఉదాహరణకు, లూకా 21:5-6లో యేసు ఇచ్చిన ప్రవచనమును వినండి:

> కొందరు ఇది అందమైన రాళ్లతోను అర్పితములతోను శృంగారింపబడియున్నదని దేవాలయమును గూర్చి, మాటలాడుచుండగా ఆయన ఈ కట్టడములు మీరు చూచుచున్నారే, వాటిలో రాతిమీద రాయి యుండకుండ అవి పడద్రోయబడు దినములు వచ్చుచున్నవని చెప్పెను (లూకా 21:5-6).

యూదులు తమ పాపముల నుండి మారుమనస్సు పొందుటకు నిరాకరించారు కాబట్టి యూదుల దేవాలయము నాశనము చేయబడుతుంది అని యేసు సెలవిచ్చాడు. అయితే యేసు మరణించినప్పుడు

కూడా దేవాలయము నిలువబడి ఉంది. అది దానికి కొంత కాలము తరువాత క్రీ.శ. 70లో రోమీయులు యెరూషలేమును నాశనము చేసినప్పుడు నాశనమైయ్యింది.

నిశ్చయముగా, యేసు చేసిన ప్రవచనములన్నీ నెరవేర్చబడలేదు. ఉదాహరణకు, దేవుని రాజ్యమును అధికారికముగా స్థాపించుటకు ఆయన ఇంకా తిరిగిరాలేదు. కాని ఆయన వస్తాడు. వాస్తవానికి, యేసు తాను చేసిన వాగ్దానములన్నిటిని నెరవేర్చుతాడని మనము సంపూర్ణ నిశ్చయతను కలిగియుండవచ్చు. ఎందుకంటే, ఆయన ప్రవచనములను లేఖనములు మరియు మిగిలిన చరిత్ర అంతటి వెలుగులో మనము విశ్లేషించదగిన సందర్భములన్నిటిలో, ఆయన మాటలు ఎల్లప్పుడు వాటి యొక్క నెరవేర్పు ద్వారా నిర్ధారణపొందాయి. మరియు ఆయన మాటలు మునుపు ఎల్లప్పుడు నెరవేరాయి కాబట్టి, భవిష్యత్తులో కూడా అవి నెరవేరతాయి అనే నిశ్చయతను మనము కలిగియుండవచ్చు.

> పాత నిబంధన చరిత్రలోనికి మనము తిరిగి వెళ్తే ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మొదటి రాకడలో దేవుడు వాగ్దానములను ఏ విధముగా నెరవేర్చాడో మనము చూడవచ్చు అనే నిశ్చయత మనకుందని నా ఆలోచన. ఆదికాండము 3:15లో ఆయన చేసిన మొదటి వాగ్దానము మొదలుకొని మనము కలిగియున్న ప్రవచన ప్రత్యక్షత వరకు ఒక్కొక్క మెట్టుగా, దేవుడు తన కుమారుడైన మెస్సీయ యొక్క రాక కొరకు ఎదురుచూశాడు. అది అంతా జరిగింది. అదంతా ఇప్పటికి 2000 సంవత్సరాల క్రితం జరిగింది. తరువాత యేసు ఆయన రాకను గూర్చి మరియు ముగింపబడిన కార్యమును గూర్చి, ఆయన తిరిగివస్తాడని, అది జరుగుతుంది అని ఆయన చెప్పినప్పుడు, దేవుడు మునుపటి కాలములో వాగ్దానములను నెరవేర్చాడు కాబట్టి భవిష్యత్తులో కూడా ఆయన నెరవేర్చుతాడు.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్

యేసు ప్రవక్త స్థానముకు కావలసిన అర్హతలను కలిగియున్నాడు అని చూశాము కాబట్టి, ఆ స్థానము యొక్క కార్యములను ఆయన ఎలా నెరవేర్చాడో చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## కార్యములు

ఈ పాఠంలో ఇప్పటి వరకు మనము చెప్పినట్లు, ప్రవక్తలు దేవుని నిబంధనా రాయబారులైయున్నారు. వారు ఆయన చిత్తమును ఆయన ప్రజలకు వివరించారు, వారిని తిరుగుబాటు నుండి మారుమనస్సుపొందమని హెచ్చరించారు, మరియు దేవునికి స్వామిభక్తి చూపమని ప్రోత్సహించారు. విశేషంగా, వారి కార్యముల యొక్క మూడు అంశములను మనము చూశాము: వారి అధికారము, వారి పని, మరియు వారి విధానములు.

మన పాఠంలోని ఈ సమయములో, పాత నిబంధన ప్రవక్తల యొక్క కార్యములకు అనుగుణంగా ప్రవక్తగా యేసు యొక్క కార్యములను మనము వివరిద్దాము. మొదటిగా, దేవుని కొరకు మాట్లాడుటకు యేసు కూడా అధికారము కలిగియుండెను అని మనము చూద్దాము. రెండవదిగా, ఆయన చేసిన పని పాత నిబంధన ప్రవక్తల పనిని పోలియుండినది అని మనము చూద్దాము. మరియు మూడవదిగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన విధానములు వారి విధానములను పోలినవిగా ఉన్నాయని మనము చూద్దాము. మొదటిగా దేవునికి ప్రతినిధిగా ఉండుటకు యేసు కలిగియుండిన అధికారమును చూద్దాము.

### అధికారము

తన తండ్రి తరుపున మాట్లాడుటకు యేసు అధికారము కలిగియుండెను అని క్రొత్త నిబంధన చాలా స్పష్టముగా మాట్లాడుతుంది. దీనిని మనము యోహాను 7:16-19, 12:49-50, మరియు 14:24 వంటి లేఖన భాగములలో చూస్తాము. ఈ లేఖన భాగములలో, తండ్రియైన దేవుడు ఆయన మీద ఉంచిన అధికారము ద్వారా యేసు మాట్లాడాడు.

యోహాను 7:16-18లో యెరూషలేములోని జనసమూహమునకు యేసు చెప్పినట్లు:

> నేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే ... తనంతట తానే బోధించువాడు స్వకీయ మహిమను వెదకును గాని తన్ను పంపినవాని మహిమను వెదకువాడు సత్యవంతుడు, ఆయన యందు ఏ దుర్నీతియులేదు (యోహాను 7:16-18).

యేసు తండ్రి యొద్ద నుండి పొందుకున్న అధికారము, తనను చేర్చుకున్నవారు తండ్రిని చేర్చుకున్నట్లే, మరియు తనను తిరస్కరించినవారు తండ్రిని తిరస్కరించినట్లే అని యేసు చేసిన బోధనలో కూడా రుజువవుతుంది. ఇది చాలా స్పష్టముగా మత్తయి 10:40, మార్కు 9:37, లూకా 9:48, మరియు యోహాను 13:20, మరియు 12:44 వంటి అనేక వాక్యభాగములలో స్పష్టముగా కనిపిస్తుంది. ఉదాహరణకు, యేసు పలికిన మాటలు లూకా 10:16లో ఇలా ఉన్నాయి:

> “ . . . నన్ను నిరాకరించువాడు నన్ను పంపినవానిని నిరాకరించును” (లూకా 10:16).

దేవుని యొక్క అధికారిక సందేశకుని యొక్క వ్యక్తిత్వము మరియు సందేశము నుండి ప్రక్కకు మళ్ళువారు తుదకు ఆ సందేశము యొక్క ప్రామాణికతను గుర్తిసారు. అయితే దుఃఖకరముగా, ఆ సమయమునకు వారు స్పందించు అవకాశమును కోల్పోయియుంటారు.

యోహాను 8:26-28లో యేసు తన విరోధులను ఎదుర్కొన్న ఈ కథనమును వినండి:

> మిమ్మునుగూర్చి చెప్పుటకును తీర్పు తీర్చుటకును చాల సంగతులు నాకు కలవు గాని నన్ను పంపినవాడు సత్యవంతుడు; నేను ఆయనయొద్ద వినిన సంగతులే లోకమునకు బోధించుచున్నానని చెప్పెను తండ్రిని గూర్చి తమతో ఆయన చెప్పెనని వారు గ్రహింపక పోయిరి. కావున యేసు మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు, నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు (యోహాను 8:26-28).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు యొక్క ప్రవచన అధికారమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, యేసు నెరవేర్చుటకు పంపబడిన పనిని చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

### పని

ఇంతకు ముందు మనము గమనించినట్లు, ప్రవక్తలు దేవుని యొక్క నిబంధనా రాయబారులు కాబట్టి, ఆయన నిబంధన యొక్క వివరాలను దేవుని ప్రజలకు జ్ఞాపకము చేసి వాటి షరతులను అనుసరించునట్లు వారిని ప్రోత్సహించు పని వారికి అప్పగించబడింది. మరియు ప్రవక్తగా ఆయన పాత్రలో, ఈ పని యేసుకు కూడా అప్పగించబడింది. దేవుని రాజ్యము యొక్క అంతిమ ఘడియలు వచ్చుచున్నవి అనే సత్యమును యేసు ప్రకటించిన విధానములో కూడా మనము దీనిని చూస్తాము.

మొదటిగా, దేవుని రాజ్యమును గూర్చి ఆయన చేసిన బోధలన్నిటిలో, దేవుని రాజరికము మరియు అధికారము యొక్క సత్యమును ఆయన ప్రకటించాడు, తద్వారా ఆయన ప్రజలతో దేవుని నిబంధన యొక్క ఉనికిని ఆయన ఉద్ఘాటించాడు. దీనిని మనము అనేక స్థలములలో, ముఖ్యముగా మత్తయి 6:10లో చూస్తాము, అక్కడ యేసు దేవుని రాజ్యము భూమి మీదికి రావాలని, ఆయన చిత్తము జరగాలని ప్రార్థించమని శిష్యులకు బోధించాడు.

రెండవదిగా, నిబంధనా షరతులు ఇంకను ఉనికిలో ఉన్నాయని, మరియు ప్రజలు వాటిని పాటించుటలో విఫలమయ్యారని కూడా యేసు నిర్ధారించాడు. ప్రజలు తమ పాపముల నుండి మారుమనస్సు పొందాలని మత్తయి 4:17, మరియు మార్కు 1:15 వంటి చోట్ల యేసు చేసిన బోధనలలో ఇది స్పష్టమవుతుంది.

మరియు మూడవదిగా, నిబంధన యొక్క పరిణామాలను యేసు ఉద్ఘాటించాడు. ఉదాహరణకు, మత్తయి 23లో ఇవ్వబడిన ఏడు శ్రమలలో, తీర్పును తప్పించుకొనుటకు దేవునికి విధేయులు కమ్మని యేసు దేవుని ప్రజలకు బోధించాడు. మత్తయి 5:3-12లో కొండ మీద ప్రసంగమును ఆరంభించు ధన్యవచనములలో, ఆయన దీవెనలను పొందుకొనుటకు దేవుని కరుణ కొరకు వేడుకొనమని ఆయన దేవుని ప్రజలను ప్రోత్సహించాడు.

లూకా 4:17-21లో ఆయన బహిరంగ పరిచర్య యొక్క ఆరంభములో యేసు ఈ పనిని క్రోడీకరించిన విధానమును వినండి:

> ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతి కియ్యబడెను; ఆయన గ్రంథము విప్పగా: ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు ... ఆయన - నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను (లూకా 4:17-21).

ఇక్కడ, యెషయా 61లో ప్రవచించబడిన దేవుని రాజ్య పునరుద్ధరణను గూర్చిన సందేశమును ప్రకటించువాడు తానేనని యేసు విశేషముగా తనను తాను గుర్తించుకున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు తన విరోధుల మీదికి అంతిమ తీర్పును తెచ్చుటకు మరియు ఇశ్రాయేలు ద్వారా తన రాజ్యమును లోకమందంతట వ్యాపింపజేయుటకు వచ్చినప్పుడు, ఒక విశేషమైన ప్రవక్త ద్వారా ఆయన ఈ కార్యమును చేయుట ఆరంభిస్తాడు. దేవుని రాజ్యము తుదకు వస్తుంది అనే సువార్తను, లేక శుభ సందేశమును ఆ ప్రవక్త ప్రకటిస్తాడు. మరియు ఆ ప్రకటన కాలములో, ప్రవక్త దేవుని నిబంధనా ప్రజలకు వారి బాధ్యతలను గూర్చి కూడా జ్ఞాపకము చేస్తాడు - నిబంధనా శాపములను తప్పించుకొనుటకు తమ పాపములను ఒప్పుకోమని వారిని ప్రోత్సహించుట, మరియు దేవుని నిబంధనా ఆశీర్వాదములను పొందుకొనుటకు నమ్మకముగా ఓరిమి కలిగియుండుట. మరియు యేసు యొక్క సొంత సాక్ష్యము ఆధారంగా, మన ప్రభువు స్వయంగా ప్రవక్తయైయున్నాడు.

> సువార్త మరియు దేవుని రాజ్యమునకు మధ్య ఉన్న అనుబంధము ఏమిటి? మార్కు సువార్త 1లో, యేసు పలికిన మొదటి మాటలు ఏమనగా, "కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడి." సువార్త అనగా దేవుని రాజ్య పరిపాలన లోకమునకు వచ్చియున్నది అనే శుభవార్తను ప్రకటించుట. ఈ విధంగా, యేసు చేసిన ఆశ్చర్య కార్యములన్నీ రానున్న రాజ్యము యొక్క చిహ్నములైయున్నవి. దేవుని రాజ్యము మరియు పరిపాలన మన మధ్యన ఉన్నది కాబట్టి మన పాపములు క్షమింపబడుచున్నవి. గుడ్డివారు చూచుచున్నారు. కుంటివారు నడుచుచున్నారు. కుష్టువ్యాధి గల వారు శుద్ధి చేయబడుచున్నారు. దయ్యములు వెళ్లగొట్టబడుచున్నవి, మృతులు లేపబడుచున్నారు. ఇది శుభవార్త. అవును, అన్నిటి కంటే ముఖ్యముగా సిలువ — యేసు క్రీస్తు యొక్క మరణ పునరుత్థానము — అసలైన శుభావార్త. యేసు మరణించి తిరిగిలేపబడకపోతే, ఆయన మన కొరకు రక్షణను సంపాదించియుండేవాడు కాదు. ఆయన మరణ శక్తిని జయించియుండేవాడు కాదు. దేవుని రాజ్యము మన మధ్యకు వచ్చియుండేది కాదు. కాబట్టి, సువార్త ఉత్తమమైన వార్త. దేవుని రాజ్యము మన మధ్యకు వచ్చుట మానవాళి కొరకు అత్యంత దీవెనకరమైన మరియు సంతోషకరమైన విషయము.
>
> — డా. పీటర్ చౌ, అనువాదం

> దేవుని రాజ్యము మరియు సువార్తకు మధ్య ఉన్న అనుబంధము ఏమిటి? అనునది క్రొత్త నిబంధనలో కనిపించు ఒక వాస్తవమైన ప్రశ్న. దేవుని రాజ్యము స్త్రీలు మరియు పురుషుల హృదయాలలో దేవుని యొక్క పరిపాలన మరియు రాజ్యము అని మనము అర్థము చేసుకొనుచు ఆరంభించినప్పుడు, ఆ పరిపాలన మరియు రాజ్యము వారి తాకబడిన జీవితములోని ప్రతి భాగములో వ్యక్తపరచబడుతుంది. వారు సువార్త సందేశము, *ఇవాంగెలియోస్*, శుభవార్త, అనగా వారి పాపముల కొరకు క్రీస్తు తన జీవితమును సిలువలో కుమ్మరించాడు అను సందేశము ద్వారా వారు ఆ రాజ్యము మరియు పరిపాలనలోనికి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> చేర్చబడతారు. మరియు ఆ సువార్త యొక్క పరివర్తన కలిగించు శక్తి ద్వారా, వారి చుట్టు ఉన్న లోకమును మార్చుటకు మరియు రాజ్యమును గూర్చిన దేవుని కార్యమును వారి జీవితములోని ప్రతి భాగములోనికి తెచ్చుటకు వారు పిలువబడతారు.
>
> — డా. జెఫ్ లోమాన్

యేసు యొక్క ప్రవచన అధికారము మరియు పనిని మనము చూశాము కాబట్టి, ఆయన పరిచర్యను నెరవేర్చుటకు ఆయన ఉపయోగించిన విధానములను ఇప్పుడు చూద్దాము.

## విధానములు

పాత నిబంధన ప్రవక్తల వలె, యేసు తన ప్రవచన పనిని నెరవేర్చుటకు ఉపయోగించిన ప్రాథమిక విధానము మాట్లాడుట. అనగా, దేవుని మాటలను వారికి బోధించుట ద్వారా ఆయన ప్రజలను దేవుని నిబంధనకు జవాబుదారులుగా చేశాడు. వారి పాపమును గూర్చి ఆయన వారిని నిందించాడు; లేఖనములలో బయలుపరచబడిన విధముగా దేవుని చిత్తమును అంగీకరించమని మరియు మారుమనస్సు పొందమని ఆయన వారికి ఆజ్ఞ ఇచ్చాడు; నమ్మకత్వములో ఓరిమితో కొనసాగమని వారిని ప్రోత్సహించాడు; రానున్న తీర్పును గూర్చి వారిని హెచ్చరించాడు; మరియు నమ్మకముగా ఉన్నవారికి ఆయన ఆశీర్వాదములను వాగ్దానం చేశాడు. ఆయన ఉపమానములు చెప్పాడు. ఆయన భవిష్యత్తును గూర్చి ప్రవచించాడు. ఆయన ప్రార్థించాడు. మరియు ఆయన దేవుని ప్రజల కొరకు విజ్ఞాపన చేశాడు.

ఆసక్తికరముగా, యేసు చేయని ఒక పని ఏమిటంటే ఆయన తన బోధలను మన కొరకు లేఖనములో వ్రాయలేదు. కాని, పాత నిబంధన ప్రవక్తల వలెనె, ఆయన కొరకు ఈ పనిని చేయుటకు ఆయన శిష్యులను కలిగియుండెను. క్రొత్త నిబంధనలో నాలుగు సువార్తలు ఉన్నాయి — ఆయన మాట్లాడిన ప్రవచన పరిచర్యను గూర్చి వ్రాసిన యేసు శిష్యులైన మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను.

మరియు పాత నిబంధన ప్రవక్తల వలె, తన ప్రవచన పరిచర్యలో యేసు మాట్లాడుటతో పాటుగా అనేక ఇతర విధానములను కూడా ఉపయోగించాడు — మౌఖిక సంభాషణ కంటే ఎక్కువగా విశేష కార్యముల మీద ఆధారపడిన విధానములు. మరియు ఇది ఆయన చేసిన ఆశ్చర్య కార్యములలో అత్యంత స్పష్టముగా బయలుపరచబడింది. వాస్తవానికి, ఇశ్రాయేలు చరిత్రలోని ప్రవక్తలందరికంటే యేసు ఎక్కువ అద్భుతములను చేశాడు. మరియు యేసు చేసిన శక్తివంతమైన అద్భుత కార్యములు దేవుని రాయబారిగా ఆయన వారసత్వమునకు సాక్ష్యమిచ్చాయి; యేసు చేసిన ప్రతిదానికీ దేవుడు ఇచ్చిన బలమైన సమర్థనను అవి కనుపరచాయి.

యోహాను 10:25లో యేసు సెలవిచ్చినట్లు:

> నేను నా తండ్రి నామమందు చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి (యోహాను 10:25).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు పాత నిబంధన ప్రవక్తల వలె చిహ్నాత్మకమైన కార్యములను కూడా చేశాడు. ఉదాహరణకు, మత్తయి 3:15-17లో ఒక చిహ్నాత్మక కార్యముగా ఆయన బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా నీటి బాప్తిస్మమును పొందాడు. మరియు, పాత నిబంధన ప్రవక్తల వలె, యేసు ఆత్మీయ పోరాటాలను కూడా చేశాడు. ఉదాహరణకు, మత్తయి 4:1-11, మరియు లూకా 4:1-13లో ఆయన అపవాది శోధనను జయించాడు. మరియు మార్కు 1:25-26, మరియు 5:13లో ఆయన దయ్యములను వెళ్లగొట్టాడు.

యేసు యొక్క ప్రవచన అధికారమును, పనిని మరియు విధానములను చూచుట ద్వారా ఆయన ప్రవక్త స్థానమును సంపూర్ణముగా నెరవేర్చాడని మనము చూడవచ్చు. ఇందు మూలముగా, ఆయన ప్రవచించిన ప్రతి విషయము నెరవేరుతుంది అనే నిశ్చయతను మనము కలిగియుండవచ్చు; యేసు మాటలు నమ్మదగినవి మరియు సత్యమైనవి. కాబట్టి ఆయన మాటలను విని ఆయనకు విధేయులైయ్యే బాధ్యత మనకు ఉంది. దేవుని యొక్క నిబంధనా సమాజములో ఉన్న మనకు, యేసు మాటలకు మనము చూపు విధేయత దేవుని యొక్క నిబంధనా ఆశీర్వాదములకు దారి తీస్తుంది, మరియు మన అవిధేయత శిక్షకు దారి తీస్తుంది. మరియు దేవుని ప్రజలలో సభ్యులు కానివారికి, ఆయనను తిరస్కరించువారికి ఆయన ప్రవచన పలుకులు నిత్య శిక్షను గూర్చిన హెచ్చరికగా ఉన్నాయి, మరియు తమ పాపములను ఒప్పుకొని ఆయనను విశ్వాసముతో అంగీకరించువారికి అవి జీవమును అనుగ్రహిస్తాయి.

ప్రవక్త స్థానము యొక్క అర్హతలను మరియు కార్యములను యేసు నెరవేర్చాడు అని చూశాము కాబట్టి, ప్రవచన స్థానము యొక్క భవిష్యత్తు కొరకు ఆయన పాత నిబంధన ఆకాంక్షలను ఎలా నెరవేర్చాడో క్లుప్తంగా చూద్దాము.

## ఆకాంక్షలు

ఈ పాఠంలో ఇంతకు ముందు, పాత నిబంధన యొక్క ముగింపులో, దేవుని రాజ్యము యొక్క అంతిమ ఘడియల విషయములో ప్రవక్తల కొరకు కనీసం మూడు ఆకాంక్షలు ఉన్నాయని మనము చెప్పాము: ఒక ప్రవక్త ప్రభువు యొక్క దూతగా ఉంటాడు; మోషే వంటి అంతిమ ప్రవక్త వస్తాడు; మరియు ప్రవచనము యొక్క పునరుద్ధరణ జరుగుతుంది. మరియు మనము చూడబోవుచున్నట్లు, ఈ ఆకాంక్షలు అన్ని యేసు యొక్క వ్యక్తిత్వము మరియు పరిచర్యలో నెరవేర్పును పొందాయి.

యేసుతో అనుబంధములో ఈ ఆకాంక్షలు అన్నిటిని చూద్దాము, ప్రభువు యొక్క దూతతో ఆరంభిద్దాము.

### ప్రభువు యొక్క దూత

ఊహించబడిన ప్రవచన దూత ప్రకటనలు యెషయా 40:3-5లో మనము చూస్తాము, అక్కడ ఈ మాటలను చదువుతాము:

> ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి. ప్రతి లోయను ఎత్తు చేయవలెను ప్రతి పర్వతమును ప్రతి కొండను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అణచవలెను వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను. యెహోవా మహిమ బయలుపరచబడును ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు (యెషయా 40:3-5).

ఇక్కడ ప్రవచించబడిన ప్రత్యేకమైన ప్రవక్త ప్రభువు యొక్క రాకను గూర్చి ప్రకటించాలి, ఆ ప్రభువు తన శత్రువులను జయించి దావీదు సింహాసనమును పునరుద్ధరిస్తాడు.

మరియు వాస్తవానికి, యేసు స్వయంగా ఆయన శత్రువులను జయించుటకు వచ్చిన ప్రభువైయున్నాడు, మరియు దావీదు సింహాసనమునకు వారసుడైన రాజైయున్నాడు. యేసు ద్వారా, అంత్య దినములు మరియు దేవుని రాజ్యమును గూర్చిన ప్రవచనములన్నిటిని దేవుడు నెరవేర్చుచున్నాడు. అయితే ఆయన సందేశమును ప్రకటించు దూత ఎవరు? ప్రభువు యొక్క దూత అను ప్రవచనము యేసు విషయములో ఏ విధముగా నెరవేరింది? బాప్తిస్మమిచ్చు యోహాను యేసు యొక్క రాకను గూర్చి ప్రకటించాడు.

అపొస్తలుడైన యోహాను సువార్త 1:23వ వచనములో బాప్తిస్మమిచ్చు యోహాను పలికిన మాటలను వినండి:

> అందుకతడు ప్రవక్తయైన యెషయా చెప్పినట్టు నేను ప్రభువు త్రోవ సరాళముచేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము అని చెప్పెను (యోహాను 1:23).

దేవుని రాకను ప్రకటించు బాధ్యత బాప్తిస్మమిచ్చు యోహానుకు అప్పగించబడింది, ఆయన తన శత్రువులను ఓడించి తన ప్రజలను దీవించుటకు వస్తాడు. మరియు బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించినది యేసును గూర్చియే.

యోహాను సువార్త 1:32-34లోని ఈ కథనమును వినండి:

> మరియు యోహాను సాక్ష్యమిచ్చుచు ఆత్మ పావురమువలె ఆకాశమునుండి దిగివచ్చుట చూచితిని; ఆ ఆత్మ ఆయనమీద నిలిచెను. నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు నీవెవనిమీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను. ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చి తిననెను (యోహాను 1:32-34).

దేవుని శత్రువులను ఓడించి దావీదు కుటుంబమునకు సింహాసనమును పునరుద్ధరించుట ద్వారా దేవుని రాజ్యమును తెచ్చుటకు వచ్చిన దేవుని కుమారునిగా యేసును గుర్తించుట ద్వారా యోహాను తన ప్రవచన బాధ్యతను నెరవేర్చాడు.

యేసు నెరవేర్చిన పాత నిబంధన భవిష్యత్తు ప్రవచనమును గూర్చిన రెండవ ఆకాంక్ష ఏమనగా, మోషే వంటి అంతిమ ప్రవక్త ఒకడు వస్తాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## మోషే వంటి ప్రవక్త

ద్వితీ. 18:16లో, మోషే ఈ మాటలను ఇశ్రాయేలుకు సెలవిచ్చాడు:

> నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను (ద్వితీ. 18:16).

అపొ. 3:22-23లో, పాత నిబంధన వేచిచూసిన మోషే వంటి ప్రవక్త యేసే అని పౌలు స్పష్టముగా బోధించాడు.

మోషే కాలము మొదలుకొని మునుపెన్నడూ చూడని విధముగా యేసు అద్భుతములను చేశాడు. మోషే తరువాత మోషే కలిగియున్నంత జ్ఞానము కంటే గొప్ప జ్ఞానముతో ప్రవచించింది ఆయనే. మోషే వలె ఆయన దేవునిని ముఖాముఖిగా ఎరిగియుండెను. ఆయన ప్రవచన బోధకు విశ్వాసముతో స్పందించు వారంతా నిజముగా నిబంధనను పాటించువారిగా పరిగణించబడునట్లు యేసు చూశాడు, తద్వారా వారు దేవుని నిబంధనా రాజ్యము యొక్క సంపూర్ణ ఆశీర్వాదములు పొందుకుంటారు.

హెబ్రీ 3:5-6లో ఇలా వ్రాయబడియున్నది:

> ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడైయుండి దేవుని యిల్లంతటిలో నమ్మకముగా ఉండెను. అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటిమీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు (హెబ్రీ 3:5-6).

వాస్తవానికి, మోషే తరువాత యేసు అత్యున్నతమైన ప్రవక్త మాత్రమే కాదుగాని, చరిత్రలోనే ఆయన అత్యున్నతమైన ప్రవక్త అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. యేసుకు ముందు, ఆయన ప్రవక్తల ద్వారా దేవుడు చేసిన కార్యము సుదీర్ఘ కాలము వరకు జరిగింది మరియు ఆయన అనేక విధానములను పద్ధతులను ఉపయోగించాడని హెబ్రీ. 1:1-2 బోధిస్తుంది. అయితే దేవుని రాజ్యము యొక్క పునరుద్ధరణ కలుగు ఈ దినములలో, అందరి కంటే గొప్ప ప్రవక్తయైన తన కుమారుని ద్వారా దేవుడు మనకు మరింత గొప్ప ప్రత్యక్షతను ఇచ్చాడు. యోహాను 1:18 మరియు 14:9లో మనము చూచునట్లు, యేసు తండ్రి యొక్క గుర్తింపు, చిత్తము మరియు రక్షణకు పరిపూర్ణమైన మరియు స్పష్టమైన ప్రత్యక్షతగా ఉన్నాడు. వాస్తవానికి, యోహాను 1:14 ప్రకారం, యేసు స్వయంగా శరీరధారియైన దేవుని వాక్యమైయున్నాడు.

> ఆయన ముందు వచ్చిన ప్రవక్తలందరి కంటే యేసు ప్రత్యక్షత యొక్క ఔన్నత్యము యేసు దేవుని వాక్యమును ప్రకటించుట మాత్రమే గాక, శరీరధారియైన దేవుని వాక్యము అయ్యున్నాడు అను సత్యము మీద ఆధారపడియున్నది. ఆయన దేవుని వాక్యమును దాల్చుకొనియున్నాడు. ఆయనకు ముందు వచ్చిన ప్రవక్తలందరు, ఎంతో గొప్ప పరిచర్య కలిగియుండినా, దేవుని వాక్యము యొక్క ప్రతినిధులైయుండిరి. యేసు కూడా ఆయన వచ్చినప్పుడు, దేవుని వాక్యము యొక్క ప్రతినిధి అయ్యున్నాడు; ఆయన దేవుని రాజ్యమును ప్రకటించాడు;

పశ్చాత్తాపమును ప్రకటించాడు; దేవుని ఆజ్ఞలను ప్రకటించాడు, కాని ఆయన శరీరధారి గనుక దేవుని గుర్తింపును దాల్చిన విధముగా ఆయన ప్రకటించాడు.

— డా. రోబ్ లిస్టర్

కాబట్టి, యేసు ప్రవక్తగా వచ్చినప్పుడు, ఇశ్రాయేలులో ప్రవక్త, యాజకుడు మరియు రాజు యొక్క పాత్రలను నెరవేర్చుతూ ఆయన వస్తాడు, మరియు ఈ స్థానములన్ని క్రీస్తులో నెరవేర్చబడతాయి. ఒక ప్రవక్తగా మోషే "నా వంటి వాడు" వస్తాడు అని ప్రవచించిన వ్యక్తి ఈయనే. అప్పుడు ఆయన ఇతర ప్రవచనమంతటికి ముగింపు పలుకుతాడు. దేవుడు అంతిమమైన మార్గములో తన కుమారుని ద్వారా మాట్లాడుటకు కారణం, ఇతర ప్రవక్తలు ఎవ్వరు దేవుడైయుండలేదు, మరియు ఏ ఇతర ప్రవక్తలు కూడా దేవుని యొక్క సంపూర్ణ ప్రత్యక్షతను తమలో కలిగియుండలేదు. అయితే ఇప్పుడు వచ్చువాడు నిజముగా బయలుపరచువాడు. దేవుని గూర్చి ఎరిగినవాడు వచ్చుచున్నాడు ఎందుకనగా ఆయన స్వయంగా దేవుడు. ఆయనకు దేవుని ప్రణాళికలన్నీ తెలుసు. ఆయనకు దేవుని పరిశుద్ధత తెలుసు. దేవునికి ప్రాయశ్చిత్తము చెల్లించుటకు ఏమి అవసరమో ఆయనకు స్పష్టముగా తెలుసు. కాబట్టి దేవుడు కలిగియున్న ప్రతి ఆలోచన, దేవుడు ఆసక్తి కలిగియున్న ప్రతి విషయము ఆయనయందు ఉన్నది కాబట్టి, ఆయన దేవుడు కాబట్టి ఆయనకు తెలుసు. కాబట్టి, మన ప్రవక్తగా ఆయన వ్యక్తిత్వము మరియు ఆయన మాటలలో క్రీస్తు ప్రత్యక్షత యొక్క కృపామృతము క్రీస్తు బయలుపరచిన దానికి మించి మరొక ప్రశ్న మనకు అడగవలసిన పని లేదని మనకు చూపుతుంది ఎందుకనగా ఏమి బయలుపరచాలో మరియు ఏమి బయలుపరచకూడదో తెలుసుకొనుటకు ఆయన జ్ఞానము కలిగియున్నాడు. ఆయన చేయునదంతటిలో మనకు సంపూర్ణ సత్యమును మరియు సంపూర్ణ ఉదాహరణను ఇచ్చుటకు ఆయన సంపూర్ణ జ్ఞానమును కలిగినవాడు. ఆయన ఒక పరిపూర్ణమైన ప్రవక్తయైయున్నాడు.

— డా. థామస్ నెట్టెల్స్

ప్రవచన స్థానము యొక్క నెరవేర్పుగా యేసు యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఎంత చెప్పినా తక్కువే. ఆయన దేవుని చిత్తము మరియు ఉద్దేశముల యొక్క స్పష్టమైన, ఖచ్చితమైన ప్రత్యక్షతగా ఉన్నాడు, మరియు రాజ్యము యొక్క పునరుద్ధరణ కొరకు దేవుని షరతులను మరియు దేవుని వాగ్దానములను రెంటిని ఆయన బయలుపరచాడు.

పాత నిబంధన ప్రవచన ఆకాంక్షలు యేసులో నెరవేరిన మూడవ విధానము ప్రవచనము యొక్క పునరుద్ధరణకు సంబంధించినది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రవచనము యొక్క పునరుద్ధరణ

మనము ఇంతకు ముందు చూసినట్లు, దేవుని ప్రజల మధ్యలో అబద్ధ ప్రవక్తలు నిర్మూలము చేయబడి నిజమైన ప్రవక్తలు చాలా ఎక్కువగా ఉండు కాలము కొరకు పాత నిబంధన ఎదురుచూసింది. మరియు యేసులో, ఈ ఆకాంక్ష నెరవేరుట ఆరంభమైయ్యింది. నిజమైన ప్రవక్తల యొక్క సంఖ్యా ఎదుగుదల విషయములో, ఆయన శక్తి ద్వారా లోకమంతా వాక్యమును ప్రకటించుటకు అనేక మంది అపొస్తలులను యేసు అభిషేకించుట ద్వారా ఇది ఆరంభమైయ్యింది. మరియు పెంతెకొస్తు దినమున సంఘము మీద ఆయన తన ఆత్మను కుమ్మరించిన దినమున ఇది కొనసాగింది, ఫలితంగా వారంతా అన్యభాషలు మాట్లాడసాగారు.

అపొ 2:4లో, తరువాత అపొ 2:14-18లో పేతురు ఇచ్చిన వివరణలో ఈ సన్నివేశము యొక్క వర్ణనను వినండి:

> అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి ... అయితే పేతురు ... ఇట్లనెను యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియుగాక .... యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా అంత్య దినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవ్వనులు దర్శనములు చూతురు ఆ దినములలో నేను పనివారిమీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును గనుక వారు ప్రవచించెదరు (అపొ 2:4, 14:18).

ఆదిమ సంఘములో, సంఘమును ప్రవచనము నిమిత్తము బలపరచుటకు దేవుడు తన ఆత్మను పంపాడు. అట్టి ప్రవచనము యొక్క కొనసాగింపును గూర్చి ఆధునిక సంఘములు తరచుగా వాదించుచున్నప్పటికీ, రాజ్యము యొక్క ఆరంభ దినములలో యేసు బలమైన మరియు శక్తివంతమైన పరిచర్యను సంఘ స్థాపన కొరకు ఉపయోగించాడు అను విషయమును ఎవ్వరు సందేహించరు.

అయితే అబద్ధ ప్రవచనము విషయం ఏమిటి? అబద్ధ ప్రవచనము యొక్క ముగింపును గూర్చి పాత నిబంధన కలిగియుండిన ఆకాంక్ష యేసులో ఏ విధముగా నెరవేర్చబడింది? క్రొత్త నిబంధన వాక్యభాగములు కూడా అబద్ధ ప్రవచనమును సంఘములో కొనసాగుచున్న ఒక సమస్య అని గుర్తించాయి. దీనిని మనము మత్తయి 7:15 మరియు 24:11, 24; 2 పేతురు 2:1; 1 యోహాను 4:1 మరియు అనేక ఇతర వాక్యభాగములలో చూస్తాము.

సరే, అయితే సమాధానం రెండు విధాలలో ఉన్నది. ఒక వైపున, అబద్ధ ప్రవచనమును కనుగొని ఖండించు బాధ్యత కలిగియుండిన నిజమైన ప్రవక్తల సంఖ్య పెరుగుట ద్వారా అబద్ధ ప్రవచనము అరికట్టబడింది.

1 కొరింథీ. 14:29లో ఈ విషయమును గూర్చి పౌలు చేసిన బోధను వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రవక్తలు ఇద్దరు ముగ్గురు మాటలాడవచ్చును; తక్కినవారు వివేచింపవలెను (1 కొరింథీ. 14:29).

అబద్ధ ప్రవచనములను కనుగొని నిర్మూలం చేయుట సంఘములోని నిజమైన ప్రవక్తల యొక్క పని అని పౌలు స్పష్టముగా చెప్పాడు.

మరొక ప్రక్క, అబద్ధ ప్రవచనము కొనసాగు సమస్య అని స్పష్టము చేయబడింది. అయితే తుదకు, యేసు అబద్ధ ప్రవక్తలను మరియు వారి మాటలను సమూలంగా నిర్మూలం చేస్తాడు. ఆయన తీర్పులో తిరిగివచ్చి రాజ్యమును స్థాపించినప్పుడు, ఆయన అబద్ధ ప్రవక్తలను అంతిమముగా మరిఎన్నడు లేకుండా నాశనం చేస్తాడు. ఆ సమయము వరకు, యేసు తన రాజ్యమును ఆరంభించి అబద్ధ ప్రవచనమును అరికట్టుట ఆరంభించాడు అని యెరిగి ఆ ఉద్రిక్తతతో మనము జీవించాలి, కాని అబద్ధ ప్రవచనమును సంపూర్ణముగా నాశనము చేయు విధముగా ఆయన ఇంకను తీర్పును ఇవ్వలేదు.

యేసు ప్రవక్త స్థానమునకు సంపూర్ణముగా అర్హుడు; ఆయన నమ్మకముగాను నిజముగాను ప్రవక్త యొక్క కార్యములను నిర్వహిస్తాడు; మరియు ప్రవక్త యొక్క స్థానము కొరకు ఆయన పాత నిబంధన ఆకాంక్షలను నెరవేర్చుతాడు. మరియు ఇది శుభవార్త అయ్యున్నది. పాత నిబంధనలో, ఆయన ప్రజలను నిబంధనా నమ్మకత్వములోనికి నడిపించుటకు మోషే వంటి ప్రవక్తను లేవనెత్తుతానని దేవుడు తన ప్రజలకు వాగ్దానము చేశాడు. మరియు ఇప్పుడు, యేసులో, ఆ వాగ్దానము నెరవేర్చబడుతుంది. ఈ కారణము చేత, యేసును మనము చరిత్రలో అతి గొప్ప ప్రవక్తగా గుర్తిస్తాము మరియు ఘనపరుస్తాము; మనము ఆయన మాటలు విని ఆయనను నమ్ముతాము; మరియు మనము ఆయన బోధలకు లోబడి వాటికి విధేయులమగుతాము. మరియు ఆయన ప్రవచన వాక్యము సత్యము మరియు దేవుని నిబంధనా ఆశీర్వాదములను నిత్యము ఆస్వాదించునట్లు అది మనలను నడిపిస్తుంది అనే నిశ్చయత కలిగియుండి దానిని మనము చేస్తాము.

ప్రవచన స్థానము యొక్క పాత నిబంధన నేపథ్యమును మరియు క్రొత్త నిబంధన నేరవేర్పును చూశాము కాబట్టి, ఇప్పుడు మన మూడవ అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము, యేసు యొక్క ప్రవచన కార్యమునకు ఆధునిక అనువర్తన.

## ఆధునిక అనువర్తన

---

క్రీస్తు ప్రవచన కార్యము యొక్క అనువర్తనను పరీక్షించుటకు ఒక సులువైన మార్గము వెస్ట్మి నిస్టర్ *లార్జర్ కేటకిజం,* 43వ జవాబులో మనము చూడవచ్చు, అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> సమస్త యుగములలోని సంఘమునకు ఆయన ఆత్మ మరియు వాక్యము ద్వారా, భిన్నమైన మార్గములలో, వారి క్షేమాభివృద్ధి మరియు రక్షణను గూర్చిన విషయములన్నిటి విషయములో సంపూర్ణ దేవుని చిత్తమును బయలుపరచుట ద్వారా క్రీస్తు ప్రవక్త స్థానమును ఉపయోగిస్తాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ జవాబులో, కేటకిజం క్రీస్తు యొక్క ప్రవచన కార్యమును సంఘమునకు ఆయన ఇచ్చిన ప్రత్యక్షత విషయములో క్రోడీకరిస్తుంది. మరియు ఇది క్రీస్తు యొక్క బయల్పాటు కార్యములో కనీసం రెండు విషయములను ప్రస్తావిస్తుంది. మొదటిగా, అన్ని యుగములలో, ఆయన ఆత్మ మరియు మాట ద్వారా, అనేక రకములుగా క్రీస్తు ప్రత్యక్షత యొక్క పరిమాణమును గూర్చి అది మాట్లాడుతుంది. మరియు రెండవదిగా, క్రీస్తు యొక్క ప్రవచన ప్రత్యక్షత, అనగా వారి క్షేమాభివృద్ధి మరియు రక్షణకు సంబంధించిన విషయములన్నిటి విషయములో దేవుని సంపూర్ణ చిత్తమును గుర్తిస్తుంది.

*వెస్ట్మి నిస్టర్ షార్టర్ కేటకిజం* అందించిన సారాంశం సహాయకరమైనది కాబట్టి, యేసు ప్రవచన కార్యము యొక్క ఆధునిక అనువర్తనకు దానిని మనము ఒక మాదిరిగా ఉపయోగించుదాము. మొదటిగా, క్రీస్తు అనుగ్రహించు ప్రవచన ప్రత్యక్షత యొక్క పరిమాణమును, మరియు మన జీవితముల మీద దాని యొక్క పరిణామములను మనము చూద్దాము. మరియు రెండవదిగా, క్రీస్తు నుండి మనము పొందుకొను ప్రవచన ప్రత్యక్షత యొక్క అంశముల మీద, మరియు అది మన మీద ఉంచు బాధ్యతల మీద దృష్టిపెడదాము. మొదటిగా మన ప్రవక్తయైన క్రీస్తు యొద్ద నుండి మనము పొందుకొను ప్రత్యక్షత యొక్క పరిమాణమును చూద్దాము.

## ప్రత్యక్షత యొక్క పరిమాణము

క్రీస్తు “అన్ని యుగములలో, ఆయన ఆత్మ మరియు వాక్యము ద్వారా, అనేక రకములుగా” సంఘమునకు ప్రత్యక్షతను అనుగ్రహిస్తాడని కేటకిజం చెప్పినప్పుడు, లేఖనమందంతట మరియు నిజమైన ప్రవచనము ద్వారా క్రీస్తు మనతో మాట్లాడతాడు అనే బైబిలు సత్యమును అది ఉద్ఘాటిస్తుంది.

యేసు స్వయంగా అనేక ప్రవచనములను మాట్లాడాడు, కాని ఆయనకు ముందు మరియు తరువాత నిజమైన ప్రవక్తలను ప్రేరేపించుటకు ఆయన తన పరిశుద్ధాత్మను కూడా పంపాడు, మరియు వారు స్వయంగా తమ పరిచర్యలను అనేక విధాలుగా కొనసాగించారు. మరియు ఈ ప్రక్రియ అంతటి నుండి మనము ఊహించగల అత్యంత ప్రాముఖ్యమైన విషయము ఏమిటంటే, పాత మరియు క్రొత్త నిబంధనలు రెండు తన సంఘము కొరకు క్రీస్తు యొక్క ప్రవచన పలుకులైయున్నవి.

ఇప్పుడు, బైబిలు అంతా క్రీస్తు మాటలు అని ఆలోచించుట కొంచెం వింతగానే ఉంటుంది. లేఖనములోని ఏ పుస్తకమును యేసు వ్రాయలేదుగదా. సువార్తలలో కూడా, ఆయన చేసిన ఉద్ధరణములు కాకుండా అనేక విషయములు ఉన్నాయి. అయితే సంఘ చరిత్ర అంతటిలో ఇది స్థిరమైన బోధగా ఉన్నది.

ఉదాహరణకు, ఆదిమ సంఘ పితరుడైన ఓరిగన్ మూడవ శతాబ్దపు ఆరంభములో వ్రాయబడిన తన పుస్తకమైన *ఆన్ ఫస్ట్ ప్రిన్సిపుల్స్* యొక్క ముందు మాటలో లేఖనమును ప్రేరేపించు యేసు యొక్క ప్రవచన కార్యమును గూర్చి ఇలా వ్రాశాడు. ఆయన వ్రాసిన మాటలు వినండి:

> క్రీస్తు పలికిన మాటలు అంటే, ఆయన మానవునిగా ఉనప్పుడు పలికిన మాటలు మాత్రమే అని మేము భావించడం లేదు . . . ఏలయనగా ఆ కాలమునకు మునుపు, దేవుని వాక్యమైయున్న క్రీస్తు మోషేలోను ప్రవక్తలలోను

> **ఉండెను . . .అంతేగాక . . . ఆయన పరలోకమునకు ఆరోహణమైన తరువాత తన అపొస్తలుల ద్వారా మాట్లాడెను.**

సంఘ చరిత్రయంతటిలో ఉద్ఘాటించబడిన ఓరిగన్ యొక్క మాటలు, లేఖనమంతా, దాని భాగములన్ని క్రీస్తు యొక్క ప్రవచన పలుకులని ఉద్ఘాటిసస్తాయి. మరియు ఈ ఆలోచన పూర్తిగా బైబిలానుసారమైనది.

ఒక విషయం ఏమిటంటే, యేసు యొక్క ప్రవచన పరిచర్య తన నరావతారముకు మరియు భూలోక పరిచర్యకు ముందు నుండే ఉందని బైబిలు బోధిస్తుంది, ఎందుకంటే ఆయన పాత నిబంధన ప్రవక్తలను ప్రేరేపించాడు.

1 పేతురు 1:10-11లో అపొస్తలుడైన పేతురు యొక్క మాటలను వినండి:

> **మీకు కలుగు ఆ కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణనుగూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలనుగూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలనుగూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు, ఆ ఆత్మ, యే కాలమును ఎట్టి కాలమును సూచించుచువచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి (1 పేతురు 1:10-11).**

పాత నిబంధన ప్రవక్తలు దేవుని యొక్క విమోచనా వాగ్దానముల యొక్క నెరవేర్పును గూర్చి అధ్యయనము చేస్తూ ఆలోచన చేయుచుండగా వారిని ప్రేరేపించుటకు మరియు పురికొల్పుటకు క్రీస్తు పరిశుద్ధాత్మను పంపాడని పేతురు బోధించాడు. ఈ విధముగా, పాత నిబంధన అంతా క్రీస్తు యొక్క వాక్యమైయున్నది.

యేసు యొక్క ప్రవచన పరిచర్య ఆయన భూలోక పరిచర్య కంటే ముందే ఆరంభమైన విధముగానే, ఆయన పరలోకమునకు ఆరోహణమైన తరువాత కూడా అది కొనసాగింది, ఎందుకంటే క్రొత్త నిబంధనలోని అపొస్తలులను మరియు ఇతర రచయితలను తమ కార్యములలో ప్రోత్సహించుటకు యేసు తన ఆత్మను కూడా పంపాడు.

యోహాను 16:13-15లో యేసు సెలవిచ్చినట్లు:

> **... సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును ...తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని (యోహాను 16:13-15).**

బైబిలు అంతా మన కొరకు క్రీస్తు యొక్క వాక్యమని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే లేఖనములోని ప్రతి పుస్తకము ఆధునిక సంఘ జీవితమునకు అధికారికమైనది మరియు ఉపయోగకరమైనది అని అది ఉద్ఘాటిస్తుంది. మన ప్రవక్తగా క్రీస్తును చేర్చుకొనుట పాత మరియు క్రొత్త నిబంధనలతో సహా దేవుని రాజ్యమును మరియు నిబంధన యొక్క ప్రత్యక్షతలుగా ఆయన మాటలన్నిటిని స్వీకరించుట అవుతుంది. సువార్తలు, లేక క్రొత్త నిబంధన అంతటిలో ఉన్న యేసు యొక్క ఉద్ధరణములను మాత్రమే అనుసరించి మనము సంతృప్తిని పొందకూడదు. బైబిలులో ఉన్న



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సమస్తమును మనము అధ్యయనము చేసి, అర్థము చేసుకొని ఆచరించాలి ఎందుకంటే అదంతా మన కొరకు దేవుని వాక్యమైయున్నది.

అవును, ఇప్పుడు ప్రాముఖ్యమైన చారిత్రిక మార్పులకు దారితీయు విధముగా దీనిని మనము చేయాలి. ఉదాహరణకు, క్రొత్త నిబంధన వంటి తదుపరి ప్రత్యక్షత, పాత నిబంధన వంటి మునుపటి ప్రత్యక్షతను ఎలా అర్థము చేసుకోవాలో మరియు ఎలా అన్వయించాలో మనకు చూపుతుంది. కాని సామాన్య నియమము మాత్రం మార్పు లేకుండా ఉంటుంది: బైబిలు అంతా అన్ని యుగములలో ఉన్న ఆయన సంఘమునకు క్రీస్తు వాక్యమైయున్నది.

> బైబిలును మనము పరిశీలన చేసినప్పుడు, మనకు నచ్చిన స్థలములు ఉన్నాయని, మనకు నచ్చిన బైబిలు భాగములు ఉన్నాయని మనమంతా కనుగొంటాము, మరియు అనేకమంది మొదటిగా సువర్తలకు మరియు యేసు యొక్క మాటలకు ఆకర్షితులవుతారు. అయితే, వాక్యము ఉద్ఘాటించునట్లు మరియు ఆదిమ క్రైస్తవులు మరియు మొదటి తరములు తరచుగా ఉద్ఘాటించినట్లు, లేఖనమంతా దేవునిచే ప్రేరేపించబడింది, మరియు సమస్తము ప్రయోజనకరమైనది, బోధించుటకు ఉపయోగపడుతుంది, మన జీవితములలో తప్పులు దిద్దుటకు, సరియైన మార్గమును మనకు చూపుటకు, తిన్ననైన చదునైన మార్గమును చూపుటకు, జీవము
> నిచ్చు మార్గమును చూపుటకు ఉపయోగపడుతుంది. మనకు కొన్ని ఇష్టములు మరియు కొన్ని పుస్తకములంటే ఎక్కువ ఆసక్తి ఉండుటకు అనుమతి ఇవ్వబడినప్పటికీ, లేఖనములోని సాక్ష్యమంతా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే మనము సంపూర్ణమైన ప్రజలము, మరియు మనము ఇతరులతో అనుబంధమును కుదుర్చుకొనుచుండగా, ఇది మనలను దేవుని వాక్యముకు కేంద్రముగా ఉంచి దాని వైపుకు ఆకర్షిస్తుంది.
>
> — డా. జేమ్స్ డి. స్మిత్ III

మన ప్రవక్తగా యేసును సరిగా అర్థము చేసుకొనుట, ఆయన సమస్త ప్రవచన ప్రత్యక్షత యొక్క నెరవేర్పు అని, ఆయనలో దేవుని యొక్క వాగ్దానములన్నీ నెరవేర్పును పొందుతాయని సరిగా అర్థము చేసుకొనుట అంటే పాత నిబంధన ప్రత్యక్షత కూడా ఆయన వాక్యమే అని అర్థము చేసుకొనుట అవుతుంది. ఆయన సూటిగా మాట్లాడు సువార్త సందేశములు ఆయన మాటలే. అంతే గాక, ఆయన అపొస్తలులను పిలచుట — వారు ఆయన రాయబారులుగా పని చేస్తారు, వారు ఆత్మకు చెందినవారిగా వాక్యమును ఇచ్చుటకు ప్రేరణపొంది ఆయన ఎవరో మరియు ఆయన ఏమి చేశాడో బోధిస్తారు, తద్వారా, అది పాత నిబంధన అయినా, సువార్తలు అయినా, పత్రికలు అయినా, బైబిలు అంతా మన కొరకు మరియు మన హెచ్చరిక కొరకు ఇవ్వబడింది. దేవుడు మనకిచ్చిన మాటను మనము పూర్తిగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**అనుసరించాలి మరియు ఇప్పుడు యేసు క్రీస్తు యొక్క రాకడ వెలుగులో మరియు మన కొరకు ఆయన సాధించినదాని వెలుగులో దానినంతా మనము చదవాలి.**

— డా. స్టీఫెన్ వెల్లమ్

క్రీస్తు ప్రవచన ప్రత్యక్షత యొక్క పరిమాణమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, క్రీస్తు నుండి మనము పొందుకొను ప్రవచన ప్రత్యక్షత యొక్క అంశములను మరియు అది మన జీవితముల మీద మోపు బాధ్యతను చూద్దాము.

## ప్రత్యక్షత యొక్క అంశములు

*వెస్ట్మి నిస్టర్ లార్జర్ కేటకిజం* లేఖనము యొక్క అంశములను ఇలా వర్ణిస్తూ క్రోడీకరిస్తుంది, క్రీస్తు "దేవుని సంపూర్ణ చిత్తమును, వారి క్షేమాభివృద్ధి మరియు రక్షణకు సంబంధించిన విషయములన్నిటిని" ప్రవచనాత్మకముగా సంఘమునకు బయలుపరుస్తాడు. ఇప్పుడు, ఒక విధముగా, లేఖనము యొక్క సమృద్ధిని ఉద్ఘాటించు ఒక విశాలమైన కథనము ఇది. అయితే క్రీస్తు ప్రవచన స్థానము యొక్క ప్రత్యేకమైన సందర్భములో దీనిని మనము చూసినప్పుడు, ఆయన నిబంధన యొక్క షరతులను గూర్చి మనకు హెచ్చరించుటకు; మరియు దానిలోని శాపములను తప్పించుకొనునట్లు మనలను పురికొల్పుటకు, మరియు నమ్మకమైన విధేయత ద్వారా దానిలోని ఆశీర్వాదములను వెంబడించుటకు బైబిలు అంతా మనకు దేవుని యొక్క ఉత్తమైన నిబంధనా రాయబారియైన క్రీస్తు అందించాడని చూచుటలో అది మనకు సహాయపడుతుంది. కాబట్టి, దేవుని చిత్తము ఆయన నిబంధన యొక్క నియమములు మరియు మన జీవితములకు వాటి యొక్క అనువర్తన అయ్యున్నది. మరియు మన క్షేమాభివృద్ధి ఏమనగా మన రక్షణ నిబంధనా ఆశీర్వాదములను కలిగియుండగా ఆ నిబంధన యొక్క షరతులను అర్థము చేసుకొనుట.

బైబిలు అంతా ఆయన ప్రజల కొరకు దేవుని యొక్క నిబంధనా వాక్యమైయున్నది. మరియు క్రీస్తు దేవుడైయున్నాడు కాబట్టి, బైబిలు అంతా కూడా ఆయన వాక్యమైయున్నది. ఉదాహరణకు, పాత నిబంధన యొక్క ప్రామాణికతను యేసు ఎల్లప్పుడూ ఉద్ఘాటించాడు. మరియు ఆయన పరిచర్య యొక్క ముగింపులో, ఆయన వాస్తవిక శిష్యులకు పరిశుద్ధాత్మను పంపుతానని వాగ్దానం చేశాడు తద్వారా వారు నేడు మనము క్రొత్త నిబంధన అని పిలచు ఇతర లేఖనములను వ్రాయుటకు మరియు ఆమోదించుటకు అధికారమును పొందుకున్నారు.

దేవుని యొక్క నిబంధనా షరతులను తమ దినములలో ఎలా అనువర్తించాలో కూడా యేసు తన అనుచరులకు బోధించాడు. వారు నిబంధనా ఆశీర్వాదములను పొందుకొని దైవిక తీర్పును తప్పించుకొనుటకుగాను దేవుని చిత్తమునకు విధేయులుకమ్మని ఆయన వారిని పురికొల్పాడు. పౌలు వ్రాసినట్లు, మన ప్రభువుకు లోబడుటకు మరియు ఆయనను సేవించుటకు మనలను సిద్ధపరచుటకు లేఖనమంతా సంఘమునకు ఇవ్వబడింది.

ఈ ఆలోచనల వెలుగులో, లేఖనములోని క్రీస్తు ప్రవచన ప్రత్యక్షతా అంశములలో రెండు విషయముల మీద దృష్టిపెడదాము. మొదటిగా, ఆయన ప్రవక్త స్థానమును గూర్చిన సరైన అవగాహన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనమంతటిని అనువదించుటలో మనకు ఎలా సహాయపడుతుందో మనము వివరిద్దాము, తద్వారా మనము దేవుని చిత్తము విషయములో అభివృద్ధిని పొందుతాము. మరియు రెండవదిగా, లేఖనమునకు మనము అప్పగించుకొనుచుండగా క్రీస్తు ప్రవచన స్థానము యొక్క సరైన అవగాహన మనలను ఎలా నడిపించగలదో మనము వివరిద్దాము, తద్వారా రక్షణ యొక్క నిబంధనా ఆశీర్వాదమును మనము పొందుకుంటాము. ప్రవక్తగా క్రీస్తు యొక్క పాత్ర మనము లేఖనమును అనువదించు విధానము మీద ప్రభావము చూపుతుంది అనే ఆలోచనతో ఆరంభిద్దాము.

## లేఖనమును అనువదించుట

పురాతన పశ్చిమ ఆసియాలో, ప్రభువులు తమ రాయబారులు ద్వారా పంపిన సందేశములకు స్పందించు బాధ్యతను ప్రజలు గుర్తించారు. ఈ సందేశములను నిర్లక్ష్యపెట్టినప్పుడు పరిణామాలు తీవ్రంగా ఉండేవి. దేవుని ప్రత్యక్షత విషయములో కూడా ఇదే నిజమైయున్నది. దేవుడు తన చిత్తమును తన ప్రజలకు బయలుపరచినప్పుడు, ఆయన మన యొద్ద నుండి కోరుకొనునది మనము అర్థము చేసుకొనుటకు, మరియు ఆయన రక్షణను పొందుకొనుటకు ఆయనకు విధేయతతో స్పందించుటకు ఆయన మాటలు మనము వినాలని ఆయన కోరతాడు. దీని వెలుగులో, పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు ఇచ్చిన లేఖనములోని మాటలు కొన్ని సమస్యలు, లేక సత్యములను గూర్చి ఒకని వ్యక్తిగత దృష్టికోణములు కావు. అవి గొప్ప రాజు యొక్క నిబంధనా సందేశములైయున్నవి, మరియు వాటికి విధేయతతో కూడిన స్పందన అవసరమైయున్నది.

హెబ్రీ 2:2-3లో ఇలా వ్రాయబడియున్నది:

> ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యముచేసినయెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై ... (హెబ్రీ 2:2-3).

యేసు మాటలను తిరస్కరించువారు నిత్య నిబంధనా శాపములను అనుభవిస్తారు. అయితే విశ్వాసము మరియు విధేయత ద్వారా ఆయన సందేశమును పొందుకొనువారు రక్షణ మరియు నిత్య జీవము యొక్క నిబంధనా దీవెనలను పొందుకుంటారు.

లేఖనమంతటిలో ఉన్న క్రీస్తు వాక్యము ఆయన ప్రజలకు దేవుని నిబంధనను అన్వయించుటకు ఎల్లప్పుడూ ఉద్దేశించబడింది కాబట్టి, నిబంధన యొక్క నిర్మాణమునకు అనుగుణంగా దానిని మనము ఉత్తమమైన రీతిలో అనువదించవచ్చు. మనము చూసినట్లు, ఈ నిర్మాణము యొక్క సామాన్య మూలకములు ఏమనగా, మన పట్ల దేవుడు చూపు దయ, మన నుండి ఆయన ఆశించు స్వామిభక్తి, మరియు విధేయతకు ఆశీర్వాదములు మరియు అవిధేయతకు శాపములు అను వాగ్దానము చేయబడిన పరిణామములు.

ఈ పాఠం యొక్క ఆరంభ భాగములో మనము చూసినట్లు, యేసు జన్మించుటకు ముందు పాత నిబంధన అంతటిలో ఈ విషయములు ఎంతో ప్రాముఖ్యమైయుండినవి. క్రీస్తు అపొస్తలులు పరలోకమునకు క్రీస్తు యొక్క ఆరోహణము తరువాత ఈ అంశములను గూర్చి చాలా తరచుగా వ్రాశారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు దీనిని మించి, ఇవే అంశములను ఆయన భూలోక పరిచర్యలో క్రీస్తు యొక్క ప్రవచన పరిచర్యలో మనము చూస్తాము. ఉదాహరణకు, మత్తయి 5:45 మరియు 6:26-33 వంటి వాక్యభాగములలో యేసు దేవుని యొక్క దయను గూర్చి మాట్లాడాడు. మనము మత్తయి 25:14-30లో చూచునట్లు, మానవ స్వామిభక్తి యొక్క అవసరతను గూర్చి ఆయన బోధించాడు. మరియు మానవ ప్రతిస్పందనకు కలుగు పరిణామములను గూర్చి ఆయన ఉద్ఘాటించాడు, వాటిని మనము లూకా 13:1-8 మరియు 12:35-38లో చదువుతాము.

బైబిలును అధ్యయనం చేయుచుండగా ఈ నిబంధనా నిర్మాణములను మనము మనస్సులో ఉంచుకుంటే, లేఖనమంతటి యొక్క అర్థమును అర్థము చేసుకొనుటలో అది మనకు సహాయపడుతుంది. మనము చారిత్రిక కథనములను చదివినా, లేక పద్యభాగమును, లేక జ్ఞాన సాహిత్యమును, లేక పత్రికలను, లేక ప్రవచన కార్యములను చదివినా, మనము ఇలాంటి ప్రశ్నలను అడగాలి: ఆయన ప్రజల పట్ల దేవుని యొక్క దయను ఈ లేఖనభాగము ఎలా బయలుపరుస్తుంది? ఆయన ప్రజల నుండి ఆయన కోరుచున్న స్వామిభక్తిని గూర్చి అది ఎలా బయలుపరుస్తుంది? నమ్మకముగా ఉండుటకు నిరాకరించిన వారి మీదికి వచ్చు శాపములను గూర్చి అది మనకు ఏమి చెబుతుంది? విని విధేయులగువారి కొరకు అది ఏ దీవెనలను ప్రతిపాదిస్తుంది? లేఖనము బోధించునది అంతా దేవుని దయ, కనికరము మరియు సహాయములను; ఆయనకు స్వామిభక్తి చూపుటకు మనము పూర్తి చేయాలని ఆయన కోరుచున్న అర్హతలు మరియు ధర్మశాస్త్రమునకు; మరియు విధేయతకు ప్రతిఫలములు మరియు అవిధేయతకు శిక్షలు అను పరిణామాలతో అనుబంధ పరుస్తుంది.

క్రీస్తు అనుచరులు ఆధునిక లోకములో లెక్కలేనన్ని ప్రశ్నలు మరియు ఎంపికలను ఎదుర్కొంటారు. ప్రతి రోజు, మనలను గూర్చి, మన కుటుంబము, మన పని, మన అనుబంధములు, మన సంఘములు, మన జాతీయ రాజకీయములను గూర్చి మనము నిర్ణయాలు తీసుకుంటాము. వాస్తవమేమిటంటే క్రీస్తు మనకు ఇచ్చిన ప్రవచన వాక్యము ఈ అంశములకు మరియు అనేక ఇతర అంశాలకు జవాబునిస్తుంది. దేవుని నిబంధన మన జీవితాలలోని ప్రతి విషయమును కప్పుతుంది. మరియు ఆ నిబంధనలోనే దేవునికి విధేయులమై జీవించుటకు క్రీస్తు ఆయన వాక్యమును ఒక మార్గముగా ఇచ్చాడని మనము అర్థము చేసుకునప్పుడు, ఆ వాక్యమును అర్థము చేసుకొనుటకు, దేవుని గౌరవించి ఆయన ఆశీర్వాదములను పొందుకొను విధముగా జీవించుటకు మనము మరి ఎక్కువగా సిద్ధపడతాము.

ప్రవక్తగా క్రీస్తు యొక్క పాత్ర లేఖనమును అనువదించుటకు ఎలా సహాయపడుతుంది అను ఈ అవగాహనను దృష్టిలో ఉందుకొని, రక్షణ యొక్క నిబంధనా ఆశీర్వాదములను పొందుకొను విధముగా లేఖనముకు అప్పగించుకొనునట్లు అది మనకు సహాయపడగల మార్గములను ఇప్పుడు మనము చూద్దాము.

## లేఖనమునకు అప్పగించుకొనుట

లేఖనములో బయలుపరచబడిన దేవుని చిత్తమునకు అప్పగించుకొనుటకు మనము కలిగియున్న బాధ్యతను మనము అనేక విధాలుగా క్రోడీకరించవచ్చు, మరియు ఈ పాఠ్యక్రమములో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వీటిలో చాలా వాటిని మనము చూద్దాము. అయితే ఈ పాఠంలో ప్రవక్తగా క్రీస్తు యొక్క స్థానము దృష్టికోణములో ఈ విషయములను మనము చూద్దాము.

ప్రవక్తలు సాధారణంగా ఉద్ఘాటించిన రెండు ఆలోచనల మీద మనము దృష్టిపెడదాము: నిబంధనా శాపములను తప్పించుకొనుటకు పాపములను ఒప్పుకొనుట; మరియు నిబంధనా ఆశీర్వాదములను పొందుకొనుటకు దేవుని విశ్వసించుట. పశ్చాత్తాపమును మొదట చూద్దాము.

మీకు జ్ఞాపకమున్నట్లయితే, పాపులను పశ్చాత్తాపములోనికి నడిపించునట్లు నిబంధనా శాపములతో వారిని గద్దించుట పాత నిబంధన ప్రవక్తల యొక్క ప్రాథమిక బాధ్యతలలో ఒకటైయున్నది. మరియు క్రొత్త నిబంధనలోని యేసు పరిచర్యలో కూడా ఇది ఒక భాగమైయుండినది.

మత్తయి 4:27లో యేసు బోధను మత్తయి క్రోడీకరించిన విధానమును గమనించండి:

> అప్పటినుండి యేసు పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను (మత్తయి 4:17).

వాస్తవానికి, ఈ అంశమును పాత మరియు క్రొత్త నిబంధనలు రెంటిలో కనుగొనవచ్చు. ఇది లేఖనమంతటిలో అత్యంత సామాన్యమైన అంశము. లేఖనములోని ప్రతి భాగము మనకు దేవుని యొక్క చిత్తమును బయలుపరుస్తుంది కాబట్టి, ఆయన చిత్తమును చేయుటలో విఫలమైన ప్రతి విషయములో మనము పశ్చాత్తాపపడుట ప్రతి లేఖనభాగమును అధికారికముగా అనువర్తించుట అవుతుంది.

మనందరికీ తెలిసినట్లే, పశ్చాత్తాపము అనగా దేవునికి తిరుగుబాటు చేయుట మాని ఆయన చిత్తమునకు లోబడుటయే. మన పాపము నుండి మనము ప్రక్కకు మళ్లి, విశ్వాసముతో దేవుని వైపుకు తిరుగుతాము. స్త్రీ పురుషులు రక్షణ విశ్వాసముతో క్రీస్తు యొద్దకు మొదటి సారి వచ్చినప్పుడు ఆదిమ పశ్చాత్తాపము కలుగుతుంది. మనము సువార్త వాక్యమును విని మన పాపముల నుండి మారుమనస్సు పొందుతాము. అయితే పశ్చాత్తాపము అనేది క్రైస్తవ జీవితమంతా జరగాలి అనేది కూడా సత్యమే.

ప్రొటెస్టెంట్ సంస్కరణకర్తయైన మార్టిన్ లూథర్ క్రీ.శ. 1517లో తాను వ్రాసిన 95 థీసెస్ లోని మొదటి దానిలోఈ ఆలోచనను వ్రాశాడు. ఆయన వ్రాసిన మాటలు వినండి:

> మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు "మారుమనస్సు పొందుము" అని చెప్పినప్పుడు, విశ్వాసి జీవితము అంతా కూడా ఒక పశ్చాత్తాపముతో కూడిన జీవితముగా ఉండాలని ఆయన కోరాడు.

పడిపోయిన మానవులు తరచుగా పాపము చేస్తారని, కాబట్టి విశ్వాసులకు కూడా అనుదిన పశ్చాత్తాపము అవసరము అని లూథర్ గుర్తించాడు.

దేవుని నిబంధన యొక్క షరతులను ప్రకటిస్తూ యేసు మరియు పాత నిబంధన ప్రవక్తల మాదిరిని అనుసరించుట పశ్చాత్తాపమును ప్రోత్సహించుటకు ఒక మార్గమైయున్నది. దేవుడు ఏమి కోరుచున్నాడో అవిశ్వాసులకు మనము చెప్పినప్పుడు, దేవుని శాపములను ఇచ్చు తీర్పును తప్పించుకొనుటకు తమ పాపములను విడిచిపెట్టమని మనము వారిని ప్రోత్సహించవచ్చు. విశ్వాసులు దేవుని వాక్యమును విని తన సొంత బలహీనతలను కనుగొనప్పుడు, మనము కూడా పశ్చాత్తాపపడాలి. అవును, దేవుని యొక్క నిత్య శాపముల విషయములో నిజమైన విశ్వాసులు ఎన్నడును

భయపడవలసిన అవసరము లేదు — యేసు సిలువ మీద మన కొరకు మరణించినప్పుడు వాటిని చూచుకున్నాడు. అయితే హెబ్రీ. 12:5-11లో మనము చూచునట్లు, ఆయన నిబంధనా శాపములను పోలిన విధముగా దేవుడు కొన్నిసార్లు మనలను క్రమశిక్షణలోనికి తెస్తాడు అను మాట నిజమే.

మన అనుదిన జీవితాలలో పశ్చాత్తాపమును ప్రోత్సహించుట మరియు అభ్యసించుట ద్వారా, విశ్వాసులు క్రీస్తు ప్రవచన కార్యమును గౌరవిస్తారు మరియు దేవుని నిబంధనా ఆశీర్వాదములను వెంబడిస్తారు. కాని మనము దీనిని చేయుచుండగా, దైవిక పశ్చాత్తాపము అనగా మన పాపము కొరకు నిస్సహాయముగా అంగలార్చుట కూడా కాదని గుర్తించుట చాలా అవసరము. ఈ అపరాధమును ఒప్పుకొనుట దుఃఖమును కలిగించవచ్చు కాని, అది నిరాశకు గురిచేయకూడదు. బదులుగా, దేవునితో మన అనుబంధమును, మరియు ఆయనలో మన సంతోషమును పునరుద్ధరించుట కొరకు అది ఉద్దేశించబడింది.

2 కొరింథీ. 7:10లో మనము చదువునట్లు:

> దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సును కలుగజేయును (2 కొరింథీ. 7:10).

> ప్రతి క్రైస్తవుడు అనుదిన పశ్చాత్తాపము నిమిత్తం, ప్రభువు ఎదుట పాపములను ఒప్పుకొని శుద్ధిచేయబడుటకు పిలువబడ్డాడని నా అభిప్రాయం. ప్రతిరోజు మన సిలువను ఎత్తుకోవాలని యేసు స్వయంగా చెబుతున్నాడు, మరియు ఇది మనము శ్రమనొందుటకు సిద్ధపడుట మాత్రమేగాక, సిలువ మార్గమున ప్రయాణించి మన పాపముల నిమిత్తం మరణించి దేవుని క్షమాపణను కోరుటకు ఒక సూచనగా ఉన్నది, సిలువ యొక్క అర్థము ఇదే. అయినను, అవును, ఒకరు ప్రభువు యొద్దకు మొదటిసారిగా వచ్చి తమ పాపములను ఒప్పుకునప్పుడు, అవును, వారు నూతన వ్యక్తిగా మారతారని మరియు వారు శుద్ధిచేయబడతారనే గొప్ప సత్యము ఉన్నది, మరియు ఆ గొప్ప సత్యములను మనము పట్టుకొని ఉండాలి. అయినను, నిజాయితీగా, మనము అనుదినము మన వస్త్రములను మురికి చేసుకుంటాము, మరియు మనము తెల్లగా కడగబడాలని ఆశిస్తే మనము శుద్ధిచేయబడుట కొరకు మరియు నూతనపరచబడుట కొరకు తిరిగిరావాలి. మరియు పాత నిబంధనలో స్పష్టముగా మాట్లాడు వచనములలో, పశ్చాత్తాపపడి ప్రభువు యొద్దకు తిరిగి వచ్చువారికి, అపరాధమును తమ హృదయములలో దాచిపెట్టని వారికి గొప్ప దీవెనలు ఉన్నాయి, లేక కీర్తనలు 32లోని ఈ మాటలు మీకు తెలుసు, “యెహోవా చేత నిర్దోషి అని యెంచబడినవాడు ధన్యుడు,” ఆయన వారి పాపమునకు వారిని బాధ్యులుగా ఎంచడు. మరియు మీరు ఆ కీర్తనలో చూస్తున్నట్లు, క్షమాపణపొందు వ్యక్తి సంతోషభరితుడవుతాడు. మరియు పాపములు క్షమించబడు ఆనందమును క్రైస్తవులు అనుదినము అనుభవించవచ్చు. కాబట్టి, పశ్చాత్తాపము నూతన జీవితమునకు నడిపిస్తుంది



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మరియు దానిని మనము అన్వేషించుచుండగా గొప్ప ఆశీర్వాదములను పొందుకుంటాము.
>
> — డా. పీటర్ వాల్కర్

పాపముల నుండి పశ్చాత్తాపము పొందుటను గూర్చిన ఈ అవగాహనను దృష్టిలో ఉంచుకొని, దేవునియందు విశ్వాసమును గూర్చిన విషయమును ఇప్పుడు చూద్దాము.

తమ శ్రోతలు దేవుని ఆశీర్వాదములను పొందు నిమిత్తం యేసు మరియు ఇతర బైబిలు ప్రవక్తలు దేవుని యందు కొనసాగు విశ్వాసము మరియు ఆయన నిబంధనకు విధేయతను ప్రోత్సహించారు. మరియు ఈ నియమము ఆధునిక విశ్వాసులకు కూడా వర్తిస్తుంది. ఆయన రాజ్యము దాని యొక్క సంపూర్ణతలో వచ్చునప్పుడు మనము రక్షణ ఆశీర్వాదములను పొందుకొను నిరీక్షణ కలిగియుంటే, విశ్వాసములో నిలకడగా ఉండుట మరియు దేవుని నిబంధనకు విధేయతను చూపి విశ్వాసమును కనుపరచుట చాలా ప్రాముఖ్యమవుతుంది. ఎఫెసీ. 2:8-10, 2 థెస్స. 1:4-12, హెబ్రీ. 12:1-11, మరియు యాకోబు 2:14-18 వంటి అనేక చోట్ల క్రొత్త నిబంధనలో మనము దీనిని చూస్తాము.

ఒక ఉదాహరణగా, 1 యోహాను 5:3-4లోని మాటలు గమనించండి:

> మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట. ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే (1 యోహాను 5:3-4)

ఇక్కడ యోహాను బోధించుచున్నట్లు, నిజమైన క్రైస్తవ విశ్వాసము జయిస్తుంది - అది ఓర్చుకుంటుంది - దేవుని పట్ల సమర్పణ విషయములో, మరియు దేవుని ఆజ్ఞలకు విధేయత చూపు వ్యక్తీకరణ విషయములో.

నిజముగానే, దేవుడు చేసిన వాగ్దానముల యొక్క నెరవేర్పు కొరకు ఎదురుచూస్తూ విశ్వాసము మరియు విధేయతలో ఓరిమిని చూపుట నిజముగానే సంఘర్షణ అయ్యున్నది. అయితే ఇదే సవాలు అన్ని యుగములలోని దేవుని ప్రజలు ఎదుర్కొన్నారు. పాత నిబంధనలో, క్రొత్త నిబంధనలో, మరియు సంఘ చరిత్ర అంతటిలో ఇదే జరిగింది. అయితే దేవుని వాగ్దానములు సత్యములని, ఆయన ఆరంభించిన దానిని ముగించుటకు క్రీస్తు తిరిగివస్తాడని మనకు తెలుసు.

> మీకు తెలుసా, క్రీస్తులో మనము నమ్మకముగా ఉండుటకు పురికొల్పును గూర్చి తాను వ్రాసిన పత్రికలలో అపొస్తలుడైన పౌలు చాలా స్పష్టతను కనుపరచాడు. ఇది క్రీస్తు మన కొరకు చేసిన దానిని జ్ఞాపకము చేసుకొనుట, రక్షణను జ్ఞాపకము చేసుకొనుట. ఇది అత్యంత సామన్యమైన పురికొల్పు. కాని, ఇతర పురికొల్పులను గూర్చి మనకు తెలియజేయుటకు కూడా లేఖనము ఎంతో ఆతృతను చూపుతుంది. ప్రప్రధమంగా, తీర్పు దినము రాబోవుచున్నది అను సత్యమును గూర్చి అది చాలా నిజాయితీని కనుపరుస్తుంది. మనము మాట్లాడు ప్రతి చెడ్డ

> మాట మరియు చెడ్డ పనికి మనము జవాబు ఇవ్వబోవుచున్నాము. ఇది నమ్మకముగా ఉండుటకు ఒక పురికొల్పైయుండాలి. మన ఉన్నతమైన ఆనందమును లోతైన విధేయతలో పొందుతామనే ఉన్నతమైన అవగాహనను కూడా మనము కలిగియుండాలి. అట్టి ఆనందమును ఎవరు వద్దనుకుంటారు? మన పురికొల్పు కేవలం దేవుని తీర్పును శిక్షను తప్పించుకొనుట మాత్రమే కాదుగాని, విధేయత ద్వారా దేవుడు ఇచ్చు ఆశీర్వాదములను పొందుకొనుట అని తెలుసుకొని అట్టి ఆనందమును మనము ఎందుకు పోగొట్టుకుంటాము? లేఖనము మరొక విషయములో కూడా స్పష్టముగా ఉంది. మనము గమనించుచున్న లోకములో జీవిస్తున్నాము, మరియు క్రైస్తవ సాక్ష్యములో మన విశ్వసనీయత క్రీస్తు కొరకు మన నమ్మకమైన జీవితాలను లోకము చూస్తుందా లేదా అనుదాని మీద చాలా వరకు ఆధారపడి ఉంటుంది. ఇది పరువును నిలుపుకొనునట్లు క్రీస్తుకు నమ్మకముగా ఉండుటకు పలు పురికొల్పులు ఉన్నాయని జ్ఞాపకము చేస్తుంది అని మీకు తెలుసా.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లర్, జు.

ఒక దినమున, యేసు తిరిగివచ్చినప్పుడు ఆయన వాగ్దానము చేసిన సంపూర్ణ ఆశీర్వాదములను మనము పొందుకొనునప్పుడు మన విశ్వాసము సంపూర్ణంగా సమర్థించబడుతుంది. పశ్చాత్తాపము ఇక ఉండదు, మరియు మన విశ్వాసమునకు ప్రతిఫలము లభిస్తుంది. ఆ సమయములో, భూమి మీద దేవుని యొక్క నెరవేర్చబడిన మరియు పరిపూర్ణమైన రాజ్యములో నివసించి, నిబంధనా దీవెనలన్నిటిని ఆస్వాదిస్తాము. అయితే అప్పటి వరకు, దేవునితో నిబంధనలో మన జీవితములు పాపము నుండి పశ్చాత్తాపము, తద్వారా విశ్వాసములో ఓరిమితో నిండియుండాలి. మరియు మన ప్రభువుకు మనము నమ్మకముగా జీవించినప్పుడు, మన ప్రస్తుత క్రమశిక్షణ సులువుగా ఉంటుంది, మరియు మన భవిష్యత్ ఆశీర్వాదములు పెరుగుతాయి.

## ముగింపు

ఈ పాఠంలో, నజరేయుడైన యేసు ప్రవక్త స్థానమును ఏ విధముగా కలిగియున్నాడో మరియు నెరవేర్చాడో మనము చూశాము. ప్రవక్త స్థానమునకు పాత నిబంధన నేపథ్యమును మనము పరిగణించాము. యేసులో ఈ స్థానము యొక్క నెరవేర్పును మనము చూశాము, మరియు ఆయన స్థానము యొక్క అర్హతలను కలిగియున్నాడని, స్థానము యొక్క కార్యములను చేశాడని, మరియు స్థానము కొరకు పాత నిబంధన ఆకాంక్షలన్నిటిని నెరవేర్చుచున్నాడని మనము చూశాము. లేఖనము యొక్క క్రీస్తు ప్రవచన ప్రత్యక్షత యొక్క పరిమాణము మరియు అంశముల మీద దృష్టిపెట్టుట ద్వారా ఈ ఆలోచనల యొక్క ఆధునిక అనువర్తనను మనము విశదపరిచాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.